01 page 13_01 page 13.qxd 13-04-2026 PM 10:34 Page 1

ఆసుపత్రి భద్రత, పారిశుధ్యం, వైద్య సేవల మెరుగుదలపై దృష్టి సారించండి

: హాస్పిటల్ పరిసరాల్లో సీసీటీవీ, ప్రహరీ గోడ ఏర్పాటు చేయండి

: పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి: కలెక్టర్

నంద్యాల, ఏప్రిల్ 13 ప్రభాతవార్త ప్రతినిధి

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు, ఆసుపత్రి పరిసరాల్లో భద్రతా మరియు పారిశుధ్య పరిస్థితులను మరింత బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని ఛాంబర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక వసతుల కల్పన మెరుగల వైద్య సేవలు అందించేందుకు పరికరాలు సంబంధిత అంశాలపై వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.జిలానీ, డిసిహెచ్ఎస్ డా.ఓ.లలితా, డిఎంహెచ్ఓ డా.వెంకటరమణ,

ఏపీఎంఎస్ఐడిసి ఇంజనీర్లు నరసింహారెడ్డి జయరాంరెడ్డి, ఎడి మస్తాన్, డ్రగ్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందజేయాలని వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు. హాస్పిటల్లో ఉన్న ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు మరియు ఎయిర్ కండీషనర్లను వినియోగంలోకి తీసుకురావాలన్నారు. సిఎస్ఆర్ నిధుల కింద ఎన్ని పరికరాలను మరమ్మతు చేయించవచ్చో, అలాగే జిల్లా ఖనిజ నిధి ద్వారా ఎన్ని రిపేర్ చేయించవచ్చో పరిశీలించాలని జిజిహెచ్ సూపరింటెండెంట్ ను ఆదేశించారు. ఏసీల వార్షిక నిర్వహణ ఒప్పందం విలువ రు.4.5 లక్షలు కాగా, గత ఏడాది సుమారు రు.10 లక్షలు ఖర్చు చేసినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఆసుపత్రి వెనుక భాగంలో ప్రహరీ గోడ నిర్మించి, బలమైన గేటును ఏర్పాటు చేయాలని సూచించారు. అదనంగా భద్రత దృష్ట్యా సీసీటీవీ కెమెరాను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. క్షేత్రస్థాయిలో సేవల నాణ్యతపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తానని తెలిపారు.

కర్నూలు | నంద్యాల వార్త



14 ఏప్రిల్ 2026 మంగళవారం పేజీలు 4

ఫోక్సో చట్టము.. బుట్ట దాఖలే..!

- జిల్లాలో ఫోక్సో పట్ల అధికారుల నిర్లక్ష్యం
- మైనర్ బాలికల రక్షణకు తిలోదకాలు
- గూడూరు, ఎమ్మిగనూరులలో మైనర్ బాలికలకు అన్యాయం
- పోలీస్ అధికారుల అక్రమాలపై విమర్శలు

మైనర్ బాలికల రక్షణార్థం ఏర్పాటు చేసిన ఫోక్సో చట్టం జిల్లాలో బుట్ట దాఖలు అవుతుంది.. కొందరు పోలీసు అధికారుల అవినీతి కారణంగా ఫోక్సో చట్టం నిర్వీర్యం అవుతుండడంతో మైనర్ బాలికలకు అన్యాయం జరుగుతుంది. బాలికల తల్లిదండ్రులు పోలీసుల కాళ్లు వేళ్ళు పట్టుకున్న ఫలితం శూన్యం. బాలికలకు రక్షణ కల్పించాల్సిన అధికారులే బాలికలను కిడ్నాప్ చేసిన కామాంధులకు కొమ్ముకాస్తున్నారన్న విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నాయి.

• వివరాలు 2లో

కర్నూలు సిటీ, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :

జిల్లాలోని గూడూరు, ఎమ్మిగనూరు ప్రాంతాల్లో అమ్మాయిలకు జరిగిన అన్యాయం పై జిల్లాలో బహిరంగ చర్చ నడుస్తోంది మృగాళ్ళ కిరాతకానికి అబలలు బలవుతున్నారు. అలాంటి ఆకృత్యాలపై న్యాయం అందడం ఆలస్యం అవుతుందన్న ఉద్దేశంతో.. ఫోక్సో చట్టాన్ని రూపొందించారు. ఆ చట్టంతో వేగంగా విచారణలు, శిక్షలు వేస్తున్నారు. చట్టం వచ్చిన తర్వాత ఆకృత్యాలు కొంత తగ్గాయని చెప్పవచ్చు. అంతటి ఫోక్సో చట్టంను కొందరు పోలీసు అధికారులు స్వార్థానికి వాడుకుంటున్నారు. ఆ చట్టాన్ని తమకు అనుకూలంగా మలుచుకుని సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో ఆ చట్టం పట్ల కూడా మహిళల్లో నమ్మకం సన్నగిల్లుతుంది. చట్టం బలమైనదైనప్పటికీ.. అమలు చేసే అధికారులలో చిత్తశుద్ధి లేకుంటే ఫలితం ఉండదు. కొందరు పోలీస్ అధికారుల వల్ల జిల్లాలో ఫోక్సో చట్టానికి విలువ తగ్గిపోతుంది. ఫోక్ సాంగ్ అయితే ఏంటి.. మరొకటి అయితే ఏంటి.. అమలు చేసే అధికారులను కొంటాం అనే ధోరణిలో మహిళ పట్ల ప్రకృత్యాలు చేస్తున్నారు. తాజాగా జిల్లాలోని ఎమ్మిగనూరు, గూడూరు కు చెందిన ఇద్దరు పోలీసు అధికారులు మాత్రం ఉన్నతాధికారుల ఆదేశాలను భేఖాతర్ చేస్తూ.. ఫోక్సో కేసులను ఆసరాగా చేసుకుని వసూళ్లకు తెరలేపినట్లు విమర్శలున్నాయి. స్టేషన్ కు వచ్చే మహిళల పట్ల మహిళా అనే గౌరవం లేకుండా అసభ్యకరమైన వాఖ్యలతో వారిని అవమాన పరుస్తున్నట్లు బాధితులు వాపోతున్నారు . కొడుమూరు సర్కిల్ గూడూరు పోలిస్టేషన్ లో మైనర్ బాలిక కిడ్నాప్ అయినట్లు ఫీర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేయడం జరిగింది. అయితే నేటికి ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేయకుండా వారికి వత్తాసు పలుకుతున్నారని విమర్శలు ఉన్నాయి. అమ్మాయికి, వారి కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాల్సిన పోలిసులే..

నియోజకవర్గ ప్రజల్లో వైసిపి..

కీలక రాజకీయాలలో..టిడిపి..!?

- సామాజిక వర్గంలో విగ్రహ ఖర్చు అంతా నాదే
- విగ్రహ భూమి పూజలో కనిపించని కూటమి నేతలు
- సమీపిస్తున్న స్థానిక సంస్థ ఎన్నికలకు సామాజిక వర్గం వైసీపీకే మొగ్గు చూపుతోందా
- ఎన్ని లక్షలు ఖర్చయినా నేనే చందా ఇస్తా
- శిలాఫలకంలో స్థానిక ప్రజా ప్రతినిధి పేరు ఉండకూడదు

• వివరాలు 2లో

ఆత్మకూరు ఏప్రిల్ 12 ప్రభాతవార్త :

నంద్యాల జిల్లాలోని ఆ నియోజకవర్గంలో వైసిపి పార్టీకి చెందిన కీలక చోటా నాయకుడు ఆ విగ్రహానికి ఎన్ని లక్షలు ఖర్చయినా నేనే భరాయిస్తాను అయితే ఆ సామాజిక వర్గం అంతా దాతల దగ్గరికి వెళ్లి విగ్రహానికి చందాలు అడగాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పినట్లు సమాచారం విగ్రహం తెప్పించిన తర్వాత ప్రారంభోత్సవం ముందు ఆ శిలాఫలకంపై స్థానిక ప్రజా ప్రతినిధి పేరు ఉండకూడదని గుసగుసలు వినిపిస్తున్నాయి వచ్చే మూడేళ్లలో రాష్ట్రంలో మళ్లీ వైసిపి పరిపాలన వస్తే ఒక్కొక్కరి అంతు చూస్తానని ఆ సామాజిక వర్గంలో వైసీపీ నాయకుడు బెదిరింపులకు పాల్పడినట్లు విశ్వనీయ వర్గాల సమాచారం ప్రస్తుతం ఓ విగ్రహం ఏర్పాటు విషయంలో నేటికీ అంతర్గత రాజకీయాలు కొనసాగుతూనే ఉన్నాయి ఆ సామాజిక వర్గంలో కూటమి నేతలు లేకుండానే భూమి పూజా చేపట్టినట్లు సమాచారం ఆ సామాజిక వర్గంలో ప్రజల్లో అందరూ చైతన్యంగా కనిపిస్తారే తప్ప ఎవ్వరి రాజకీయాలు వారి వే అంటూ పెద్ద ఎత్తున కూటమి నేతలపై విమర్శల రాజకీయాలు అధికమవుతున్నట్లు తెలుస్తోంది అధికార పార్టీ మాది ఆ విగ్రహం కోసం ఏర్పాటు చేసేది మేము అంటూ వైసిపి కీలక నాయకుడు చేస్తున్న రాజకీయాలపై పట్టణంలో జోరుగా చర్చలు కొనసాగుతున్నాయి మరో నాలుగు నెలల్లో స్థానిక సంస్థ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆ సామాజిక వర్గానికి చెందిన...

రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి, పార్టీలు కలిసి కూటమి ప్రభుత్వంగా ఏర్పడింది ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అన్నిటిని నెరవేర్చుకుంటూ అన్ని సామాజిక వర్గాల ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కూటమి ప్రభుత్వం సుపరిపాలన కొనసాగిస్తుంది ఈ నేపథ్యంలోని కొందరు రాజకీయ నాయకులు కీలక నేతలు కార్యకర్తలు పార్టీ శ్రేయోభిలాషులు అందరూ కలిసికట్టుగా కూటమి పరిపాలన కొనసాగిస్తున్నారు ప్రస్తుతం నంద్యాల జిల్లా లో ప్రస్తుత రాజకీయాల పరిణామాల దృశ్య ఎవరికి వారే.. యమునా తీరు అనే చందంగా రాజకీయాలను కొనసాగిస్తున్నారు ఈ నేపథ్యంలోనే మరికొందరు రాజకీయ నాయకులు కీలక నేతలు ప్రజల్లో వైసిపి పార్టీ అంటూ తిరుగుతున్న నేతలు.. నమ్ముకున్న ప్రజల్ని క్యాడర్ ను దెబ్బతీసే విధంగా లోపల టిడిపి పార్టీ అని చెప్పుకుంటూ ఆ నియోజకవర్గంలో ఓ విగ్రహ ఏర్పాటు విషయంలో మరొక్కసారి అంతర్గత రాజకీయాలు ప్రజలకు కట్టినట్టు చూపించారు అసలు ఆ నియోజకవర్గంలో ఎవరు ఏ పార్టీలో ఉన్నారు.. వైసీపీ పార్టీ నేతలు చేస్తున్న రాజకీయాల్లో తీరుపై పూర్తిస్థాయిలో తెలుసుకుందాం...

రాజ్యాంగ దిక్సూచి..

ప్రజాస్వామ్య సవ్యసాచి..!

- సమసమాజ నిర్మాత.. యువతకు స్ఫూర్తి ప్రదాత..
- అణగారిన వర్గాల ఆశాజ్యోతి..అంబేద్కర్..
- నేడు బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 135వ జయంతి..

కోసిగి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

"స్వతంత్ర భారతావని సముద్ధరణ, సర్వ సమానత్వం కోసం తన ప్రణాళికలను రాజ్యాంగంలో పొందుపరిచి రాజ్యాంగ దిక్సూచి.. ప్రజాస్వామ్య సవ్యసాచి.. దళిత బహుజనుల కోసం నూతన పేజీని సృష్టించిన ఘనత మహానీయుడు డా.బాబా సాహెబ్ బిఆర్. అంబేద్కర్.. అంధ విశ్వాసాలే ఆచారాలుగా మారి దురాచారాలై మానవత్వం మంటగలిసిన ఆనాటి భారతీయ సమాజంలో నెలకొని ఉన్న దురాచారాలను రూపుమాపి సమాజంలో సమానత్వ భావన కోసం వివిద కులాల ప్రజల మధ్య ఐక్యత నిర్మాణం చేయడం కోసం ఎందరో మహానుభావులు సంఘ సంస్కర్తలుగా నాటి సమాజంలో సంస్కరణలు తీసుకువచ్చి సమాజంపై ప్రగాఢ ముద్రను వేసి యువతకు ఆదర్శంగా నిలిచారు..ముఖ్యంగా దేశ భవిష్యత్తు కోసం భావి పౌరుల నిర్మాణం కోసం స్పష్టమైన ఆలోచన కార్యాచరణ కలిగిన దార్శనిక నేత డా.బిఆర్. అంబేద్కర్.. తన అకుంఠిత దీక్ష దక్షతలతో జీవితాంతం దానిని ఆచరణలో చూపించిన నేత.. అంతకు ముందే జ్యోతిరావు ఫూలే ఉద్యమం ప్రారంభమై అప్పటికే వందేళ్లు గడిచినా కూడా చెరువు నీటి కోసం తామంతా రక్తం చిందించాల్సి రావడం అంబేద్కర్ను తీవ్రంగా కలిచివేసింది.. ఆక్రోశం వెలికి వచ్చింది..మనో వేదనతో పంచితులైన పీడిత ప్రజలకు పోరాటాలే శరణ్యమని భావించి ఉద్యమాన్ని నిర్మించడం ద్వారా వారిని చైతన్య పరిచారు"..

బాబాసాహెబ్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14వ తేదిన రాంజీ, మాలోజీ సక్పల్ భామాబాయి దంపతులకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని రత్నగిరి జిల్లా అంబేవాడ గ్రామంలో జన్మించారు.. తండ్రి బ్రిటీష్ ఆర్మీలో సుబేదారిగా పనిచేశారు.. ఆర్థిక కష్టనష్టాలతో చిన్నతనంలోనే తల్లి మరణించింది.. తల్లిదండ్రులకు 13 మంది సంతానం కాగా, వీరిలో 9 మందిని మధ్యలోనే మృత్యువు కబలించగా, అంబేద్కర్తో పాటు సోదర, సోదరమణులు మంజుల, తులసీ, బలరాం, ఆనందరావులతో అనేక కష్టనష్టాలకోర్చి కాలం గడిపాడు.. మహానీయుడు అంబేద్కర్ మరణించాక కూడా సజీవమై విశ్వమంతా వ్యాపించి ప్రపంచ మేధావిగా భావితరాలకు ఆదర్శంగా నిలిచిన మహోన్నతుడు.. బడుగు బలహీన వర్గాలకు యావత్తు ప్రపంచానికి దిక్సూచి.. భారతదేశంలో సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంఘీక, సంక్షేమ హక్కుల రక్షణ చట్టంతో ప్రతి పౌరుడికి రాజ్యాంగం ద్వారా హక్కులను కల్పించారు.. ముఖ్యంగా విద్య, సమైక్యత, ఉద్యమం అనే మూడు సూత్రాల ఆధారంగా తన కార్యక్రమాలు రచించాడు..అనేక దురాచారాలు శాస్త్రం పేరుతో చలామణిలో ఉన్న సమయాన కుల బేధాలు, హెచ్చు తగ్గులను రూపుమాపి నవ భారత నిర్మాణం కోసం తన జీవిత కాలం నిబద్ధతతో కృషి చేసిన మహానీయుడు అంబేద్కర్.. తన జీవిత కాలంలో స్కాలర్షిప్లతో ఉన్న విద్యనభ్యసించి ఈ దేశ సమాజ రుగ్మతలను రూపు మాపేందుకు అహర రహరం శ్రమించిన వేధావి.. స్వాతంత్ర్యానంతరం దీనుల ఉద్ధరణకు రిజర్వేషన్ల అవిశ్యకతను గుర్తించి వాటిని సక్రమంగా అమలు జరిపేందుకు చట్టపరంగా రాజ్యంగంలో పకడ్బందీ ఏర్పాట్లు చేసారు అంబేద్కర్..

ప్రజా ఫిర్యాదులపై వేగంగా విచారణ

: పోలీసు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 112 ఫిర్యాదులు

కర్నూలు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :

జిల్లాలో ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కీలక వేదికగా మారిందని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పేర్కొన్నారు. సోమవారం కర్నూలు కొత్తపేటలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం 112 ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులతో ఎస్పీ నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఫిర్యాదులపై వెంటనే స్పందించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదుల్లో ప్రధానంగా ఆర్థిక మోసాలు, ఉద్యోగాల పేరుతో మోసం, బెదిరింపులు, వ్యాపార లావాదేవీలలో అక్రమాలు వంటి అంశాలు ఉన్నాయి. ఒక వ్యక్తి క్రెడిట్ కార్డు ద్వారా రూ.8 లక్షలు మోసం చేయడం, యూట్యూబ్ ఛానల్ పేరుతో బెదిరింపులు, హోంగార్డు ఉద్యోగం ఇప్పిస్తానని రూ.5 లక్షలు దోచుకోవడం, వ్యాపార సరుకుల పేరుతో రూ.30 లక్షల మోసం, కారు తీసుకుని చెక్కులపై బలవంతపు సంతకాలు చేయించడం, బ్యాంకు వివరాలు తీసుకుని ఖాతా నుంచి డబ్బులు డ్రా చేయడం వంటి కేసులు నమోదయ్యాయి. ప్రతి ఫిర్యాదును చట్టపరంగా విచారించి బాధితులకు న్యాయం చేస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు. సమస్యలను

ఆలస్యం చేయకుండా పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, సివిలు శివశంకర్, రామయ్య నాయుడు, శ్రీనివాస నాయక్ పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ తిమ్మగురుడు స్వామి రథోత్సవ వేడుకలు

గూడూరు,ఏప్రిల్ 13, ప్రభాతవార్త ఃి

గూడూరు పట్టణంలో వెలసిన శ్రీ తిమ్మగురుడు స్వామి రథోత్సవ వేడుకలు సోమవారం సాయంత్రం వైభవంగా సాగాయి. ముందుగా కోడుమూరు శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరి,ఆలయ కమిటి అధ్యక్షులు ప్రభాకర్ నాయుడు స్వామిలు స్వామి సన్నిధిలో పూత్యేక పూజలు గావించారు. అనంతరం రథోత్సవం దగ్గరకు వచ్చి అక్కడ కూడా పూజా కార్యక్రమాలను నిర్వహించి రథోత్సవ వేడుకలను ప్రారంభిం చారు. ఈ వేడుకలను తిలకించేందుకు ఆయా గ్రామాల నుంచి భక్తులు వేలాదిగా తరలొచ్చి స్వామి వేడుకలను తిలకించారు. ఈ రథోత్సవ వేడుకలను ప్రశాంతంగా నిర్వహించేందుకు కోడుమూరు సి.ఐ తబ్రేజ్,గూడూరు ఎస్.ఐ రాజకుళ్లాయప్పలు గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

సకాలంలో అంగన్వాడిలకు..

బియ్యం పంపిణీ

: సివిల్ సప్లై బఫర్ గోదాంను సందర్శించిన జెసి నూరుల్ ఖమర్

: నాణ్యత, తూకం ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని ఆదేశం

కర్నూలు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :

జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాలకు బియ్యం సరఫరా సకాలంలో, నాణ్యతతో జరిగేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కర్నూలు నగరంలోని సివిల్ సప్లై బఫర్ గోదాను సందర్శించిన ఆయన, ప్యాకింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాలకు పంపిణీ చేయబడుతున్న 3 కిలోల మరియు 25 కిలోల బియ్యం ప్యాకెట్ల తయారీ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్యాకింగ్ విధానం, నాణ్యత ప్రమాణాలు, సరఫరా వ్యవస్థపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 1886 అంగన్వాడి కేంద్రాలకు ప్రతి నెల సరఫరా జరిగే బియ్యం ప్యాకెట్ల తయారీ మరియు పంపిణీలో ఎలాంటి ఆలస్యం లేకుండా సమయపాలన కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. ప్రతి నెల 15వ తేదీ నుంచి 20వ తేదీ లోపు ప్యాకెట్ల తయారీ పూర్తి చేసి, వెంటనే పంపిణీ చేపట్టాలని ఆదేశించారు. ప్యాకింగ్ ఏజెన్సీ ప్రతినిధులతో ప్యాకింగ్ నాణ్యత, తూకం సరైన విధంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సరఫరా వ్యవస్థలో పారదర్శకత, సమర్థత పెంపొందించడంతో పాటు ఎటువంటి లోపాలు చోటుచేసుకోకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలకు సమయానికి సరఫరా జరిగితేనే గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు సరైన పోషకాహారం అందుతుందని పేర్కొంటూ, ఈ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డీఎం ఎన్. వెంకట రాముడు, సంబంధిత సిబ్బంది మరియు ప్యాకింగ్ ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రీశైల మల్లన్నకు సహస్ర దీపార్చన.

శ్రీశైలం ప్రాజెక్టు ఏప్రిల్ 13,ప్రభాతవార్త.

శ్రీశైలం క్షేత్రంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు సోమవారం సేవలను శాస్త్రోక్తముగా నిర్వహించారు.రాత్రి ఉభయ దేవాల ప్రాంగణంలోని పురాతన మండపంలో స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులకు సహస్ర దీపార్చన జరిపారు. ముందుగా ఉత్సవరులకు ప్రత్యేక అర్చనలు,హారతి పూజలు జరిపారు. తదుపరి వెయ్యి దీపాలు వెలిగించి దీపార్చన నిర్వహించారు. అనంతరం ఉభయ దేవాలయ ప్రాంగణంలోని స్వామి అమ్మవార్లకు వెండి రథోత్సవ సేవ జరిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు,అర్చక స్వాములు,ఆగమ పండితులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బోరుపై ప్రజాప్రతినిధికి కన్ను..

– నీటికోసం కష్టాలు పడుతున్నా పట్టించుకోని వైనం

మద్దికెర, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:

మండలంలోని కొత్తపల్లి గ్రామంలో పంచాయతీకి ప్రజాప్రతినిధిగా ఎన్నికైనప్పటికీ ప్రజలను విస్మరించి బోరు నుంచి వచ్చే నీటిని నేరుగా తన పొలానికి తరలించుకున్న వైనం చోటు చేసుకుంది. వేసవికాలంలో నీటి కోసం తల్లడిల్లుతున్న ప్రజలను పట్టించుకోకుండా ప్రభుత్వం లక్షలు పెట్టి వేయించిన బోరుకు మరమ్మతులు చేయించుకుని తన పొలానికి నీరు తరలించుకుంటున్నాడని గ్రామస్తులు వాపోయారు. ప్రజలకు సేవ చేయమని ఓట్లు వేసి గెలిపిస్తే ఇలా చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రభుత్వ బోరు నుంచి వస్తున్న నీరును ప్రజలకు అందించేలా చూడాలని కోరుతున్నారు.

పోలీస్ ట్రైనర్స్కు మానవ అక్రమ రవాణా నిరోధంపై అవగాహన

కర్నూలు హాస్పిటల్ ఏప్రిల్ 13ప్రభాతవార్త :

మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి పి. విజయ మేడం ఆదేశాల మేరకు, దీనేదేవరపాడు లోని డి.టి.సి కేంద్రంలో పోలీస్ ట్రైనర్స్కు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సఖి వన్ స్టాప్ సెంటర్ లాయర్ డి. శిల్ప మానవ అక్రమ రవాణా నిషేధ చట్టం 1956, వ్యభిచారం, బానిస కార్మిక వ్యవస్థ, వాటి కారణాలు, నివారణ చర్యలు, బాధితుల పునరావాసం, ఆచరణాత్మక సవాళ్లు మరియు పోలీసుల పాత్రపై సమగ్రంగా వివరించారు.

ఈ కార్యక్రమంలో వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది, పి.ఎస్.సి.ఐ రామానాయుడు పి.ఎఫ్.ఓ లలితమ్మ, మహిళా పోలీస్ తదితరులు పాల్గొన్నారు.

యాగంటి దేవస్థానమునకు 10000 విరాళం

బనగానపల్లె ఏప్రిల్ 13 ప్రభాతవార్త :

మండలంలోని యాగంటి, శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానమునకు అవుకు మండలం, చెన్నంపల్లి గ్రామ వాస్తవ్యులు శ్రీ నాగేశ్వర రెడ్డి గారి దంపతులు రూ.10116/ లు విరాళం ఆలయ చైర్మన్ బండి మోళేశ్వర రెడ్డి మరియు ఆలయ ఈవో పాండురంగారెడ్డికి అందజేయడం జరిగినది. దాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి చిత్రపటం తీర్థప్రసాదాలు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మహేష్ శర్మ సత్యనారాయణ శర్మ రాఘవేంద్ర శర్మ దేవేంద్ర శర్మ ప్రవీణ్ శర్మ లు ఆలయ సిబ్బంది రమేష్ బాబు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించుకోవాలి..

: ఆత్మకూరు సబ్ రిజిస్టర్ కే. అబ్దుల్ కరీం : ప్రతి పౌరుడు చట్టాలపై అవగాహన కల్పించుకోవడంలో ముందుండాలి

ఆత్మకూరు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త : సమాచార హక్కు చట్టాలపై ప్రతి పౌరుడు అవగాహన కల్పించడంలో ముందుండాలని ఆత్మకూరు సబ్ రిజిస్ట్రేషన్ అధికారి కే.అబ్దుల్ కరీం అన్నారు సోమవారం పట్టణంలోని రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయం ఆవరణంలో యువకులకు ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశం సబ్ రిజిస్టర్ అధికారి అబ్దుల్ కరీం మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 సంవత్సరంలో ప్రత్యేక చట్టాన్ని అమలు చేయడం జరిగిందని గుర్తు చేశారు ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగే పనులు నిర్ణయాలు ఖర్చులు తెలుసుకునే అధికారం ప్రతి పౌరుడికి ఉంటుందని తెలియజేశారు అధికారుల నుంచి కావాల్సిన సమాచారం కావాలంటే ప్రభుత్వం నిర్దేశించిన రుసుం చెల్లించి తమకు కావాల్సిన సమాచార హక్కు చట్టం ద్వారా తీసుకోవాలని వివరించారు సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో సేవలు మరింత సులభంగా అందించేందుకు ప్రభుత్వ దస్తావేజుల వివరాలను ఆన్లైన్ ద్వారా చెల్లింపులు ప్రవేశపెట్టి సులభంతరంగా చేసిందని అన్నారు రిజిస్టర్ సేవలు పొందడానికి ప్రభుత్వం ఎప్పటికప్పుడు చేపడుతున్న సంస్కరణలను దృష్టిలో ఉంచుకొని అందుకు తగ్గట్టుగా స్లాట్ బుకింగ్ చేసుకొని సబ్ రిజిస్టర్ సేవలు సద్వినియోగం చేసుకునే విధంగా ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు వీటితోపాటు సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో హిందూ వివాహ నమోదు ప్రత్యేక వివాహాల నమోదు స్టాంప్ డ్యూటీ రిజిస్ట్రేషన్ ఫీజు తో పాటు ఇతర పలు అంశాలను ప్రవేశపెట్టిందని తెలియజేశారు ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కల్పించుకొని సమాచార హక్కు చట్టం ద్వారా కావాల్సిన సమాచారం సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్.పి. శివ ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్.వి. ఆదిలక్ష్మి, ఎన్. మధుబాబు, గ్రామీణ ప్రాంత ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఫోక్సో చట్టము.. బుట్ట దాఖలే..!

(మొదటి పేజీ తరువాయి) : కేసు రాజీ కాకపోతే గ్రామంలో ఉండకుండా పోవాలని బెదిరించి బహిష్కరణ చేయించినట్ల సమాచారం. ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన ఓ బాలిక గత కొద్ది రోజుల క్రితం అదృశ్యమైనట్లు ఫిర్యాదు చేయడం జరిగింది. అయితే ఆ బాలిక వేరే అబ్బాయితో వెళ్లినట్లు బాలిక తల్లిదండ్రులు గుర్తించారు. ఆ మేరకు బాలికను తీసుకుపోయిన అబ్బాయి పై ఫోక్సో కేసు కట్టాలని అడిగారు. కానీ అక్కడ పోలీసు అధికారి మాత్రం మిస్సింగ్ కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నట్లు సమాచారం. అయితే ఆ బాలికను కనిపెట్టి తీసుకురాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా.. బాలిక తల్లిదండ్రులపై అధికారి అసభ్యకరమైన వాఖ్యలు చేసి అవమానించినట్లు బాధితులు తెలిపారు. అంతే కాకుండా అమ్మాయి బంధువులపై బెదిరింపులకు పాల్పడినట్లు సమాచారం. ఇలాంటి ఉదాహరణలు జిల్లాలో చాలానే జరుగుతున్నాయి. మైనర్ బాలికను తీసుకెళ్లడం కచ్చితంగా నేరమే. అయితే అమ్మాయి కూడా ప్రేమ మోహంలో వెళ్లిపోయిందని కొందరు పోలీసులు నీచంగా మాట్లాడుతున్న ఉదంతాలు వినిపిస్తున్నాయి. మైనర్ బాలిక అంటేనే అమాయకత్వంతో అవగాహన లేకపోవడం అని అర్థం. అందుకే బాలిక ఇష్టపడి వెళ్ళినప్పటికీ శిక్షించాల్సిన అవసరం ఉంది. కానీ పోలీస్ అధికారులు మైనర్ బాలికల విషయంలో చాలా దురుసుగా మాట్లాడుతున్నట్లు కొందరు చర్చించుకుంటున్నారు. ఫోక్సో కేసులను సైతం ఆదాయ వనరుగా మలుచుకుంటున్న అధికారులపై చర్యలు తీసుకోవడమే కాక... మైనర్ బాలికల పట్ల, వారి తల్లిదండ్రుల పట్ల నీచంగా, దురుసుగా మాట్లాడుతున్న పోలీసులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఉదాహరణకు ఇది ఒక్కటే.. కానీ ఇలాంటి సంఘటనలు అనేకం చోటు చేసుకున్నా పోలీసులతో మనకెందుకులే అనుకోని బాధితులు వదిలేసినట్లు సమాచారం. వినాయక నిమజ్జనంలో పబ్లిక్ గా బూటు కాళ్లతో తన్నినా ఇప్పటి వరకు ఆ అధికారి పై చర్యలు శూన్యం.

నియోజకవర్గ ప్రజల్లో వైసిపి.. కీలక రాజకీయాలలో..టిడిపి..!?

(మొదటి పేజీ తరువాయి) : కొందరు నేతలు రహస్యంగా వైసీపీ పార్టీకి మద్దతు ఇస్తున్నారా... లేక.. స్థానిక ప్రజాప్రతినిధి పై ఉన్న ఆవేశంతో రాజకీయాలు చేస్తున్నారా..? అనే విషయం తెలియాల్సి ఉంది ఆ విగ్రహ ఏర్పాటు విషయంలో పురపాలకు సంఘంలో ఓ కిందిస్థాయి సిబ్బందికి వైసిపి కీలక నాయకుడు ఫోన్ ద్వారా విగ్రహ ఏర్పాటు విషయాలు చర్చించుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం కూటమి ప్రభుత్వంలో అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం చేయాలని ఆశయం ఒకవైపు నీరు కారిపోతుంది ఆ ప్రజా ప్రతినిధి పేరు చెబితేనే వద్దంటున్న ఆ కీలక వైసిపి నాయకుడు ప్రజల్లో వైసీపీ పార్టీ.. అంటూ పార్టీ కండువాళ్ళతో తిరుగుతూ.. టిడిపి పార్టీలో తనకు ఉన్న పరిచయాలతో ఓ ప్రముఖ దైవ సన్నిధికి వెళ్లేందుకు వీఐపీ హోదాలో ఆ వైసీపీ నాయకుడికి ఆ ప్రజా ప్రతినిధి లెటర్ ఇచ్చినట్లు మరో సమాచారం ఇలా చెప్పుకుంటూ పోతే ఆత్మకూరు పట్టణంలో జరుగుతున్న వైసీపీ రాజకీయాలపై కూటమి నేతలు ఎందుకు మౌనం పాటిస్తున్నారో నేటికీ అంతుచికడం లేదు... ఏది ఏమైనాప్పటికీ కూటమి పార్టీ గెలుపు కోసం కష్టపడి పనిచేసిన పార్టీ నేతల్ని దూరం పెట్టి వైసీపీ పార్టీలో కీలక రాజకీయాలు కొనసాగించిన ఆ చోట నాయకుడి హవనే నేటికీ ప్రజల్లో కొనసాగుతుంది ఏది ఏమైనాప్పటికీ స్థానిక సంస్థ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో వైసీపీ నేతలకు కూటమి నేతలు అడ్డుకట్ట వేస్తారా... లేక అలాగే వదిలేస్తారా అనే విషయాన్ని వేచి చూద్దాం..!

బత్తులూరుపాడులో మహిళ మృతి

- నివాళులు అర్పించిన బీసీ ఇందిరా రెడ్డి



బనగానపల్లె, ఏప్రిల్ 13, ప్రభాతవార్త: మండలంలోని బత్తులూరుపాడు గ్రామానికిచెందిన పసుల శివమ్మ(58) అనారోగ్యం తో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి నాయకురాలు బీసీ ఇందిరా రెడ్డి, మృతురాలి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇందిరా రెడ్డి వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్త్రీ శక్తి - సమాన హక్కుల సాధనకు సమిష్టి సంకల్పం



బనగానపల్లె, ఏప్రిల్ 13, ప్రభాతవార్త: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్త్రీ శక్తి కార్యక్రమం"ను కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. లలిత గారి మార్గదర్శకత్వంలో ఘనంగా నిర్వహించారు. మహిళా సాధికారతపై విద్యార్థులను చైతన్యవంతం చేయడం, సమాజంలో సమాన హక్కుల ప్రాముఖ్యతను తెలియజేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. ఎస్. లలిత మాట్లాడుతూ మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం సమాజ అభివృద్ధికి అత్యంత కీలకమని పేర్కొన్నారు. మహిళల రిజర్వేషన్ బిల్లు రాజకీయ సాధికారతకు దోహదపడే గొప్ప నిర్ణయమని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి బలమైన ఆధారమని వివరించారు. కార్యక్రమంలో మహిళల రిజర్వేషన్ బిల్లు-2023 తక్షణ అమలు అవసరాన్ని వివరించడంతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళా సంక్షేమ పథకాల ప్రభావాన్ని కూడా వివరించారు. విద్యార్థులు, అధ్యాపకులు చురుకుగా పాల్గొని మహిళల హక్కులు, లింగ సమానత్వం, సామాజిక న్యాయం వంటి అంశాలపై చర్చలు నిర్వహించారు. విద్యార్థులు మహిళల గౌరవం, భద్రత, సమానత్వం కోసం తమ కట్టుబాటును వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మానవహారాన్ని ఏర్పాటు చేసి మహిళా సాధికారతకు తమ ఐక్యతను చాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డా. జి. నీతమ్మ, డా. జె. వసుందరమ్మ, శ్రీమతి ఎ. కౌసల్యాదేవి, శ్రీమతి సి. వరలక్ష్మి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

గుంటుపల్లి లో మినరల్ వాటర్ పథకం ప్రారంభం

వెల్దుర్తి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త : వెల్దుర్తి మండలంలోని గుంటుపల్లి గ్రామంలో పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు ఆదేశాల మేరకు మినరల్ వాటర్ పథకంలో సోమవారం గ్రామ నాయకులు ఈదుల వెంకట రాముడు ప్రారంభించారు. ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం కింద మినరల్ వాటర్ 5 రూపాయలకే 20 లీటర్ల క్యాన్ ను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి



మంత్రాలయం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త; బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని మంత్రాలయం తహసీల్దార్ రమాదేవి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ పి.విజయగారి ఆధ్వర్యంలో సోమవారం ఆదోని డివిజన్లోని పెద్దకడబూరు, కోసిగి, మంత్రాలయం మండలంల్లో సీడీపీఓ రాజేశ్వరి ఆధ్వర్యంలో కౌమార గర్భాలు, బాల్యవివాహాల విముక్తి కోసం ప్రచార రథం ద్వారా కళాజాతా ప్రదర్శన ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తహసీల్దార్ రమాదేవి మాట్లాడుతూ బాలికలు విద్య ద్వారా ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడే సమాజంలో ఒక సాంఘిక దురాచార్యమైనటువంటి బాల్యవివాహాలను అరికట్టడానికి వీలవుతుందన్నారు. బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాలను కళాజాతా ప్రదర్శన ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో సీడీజీఓ రాజేశ్వరి, సూపర్వైజర్ సుమిత్రమ్మ, స్థానిక పోలీసులు రామకృష్ణ, డీసీయూ సిబ్బంది నరసింహులు, గీతావాణి, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

- మంత్రాలయంలో జనగణన శిక్షణ కార్యక్రమం : మంత్రాలయం మండలంలోని ఆర్సీఎన్ ప్రాథమిక పాఠశాలలో జనగణన శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని తహసీల్దార్ రమాదేవి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ భారతదేశంలో జనగణన 27 జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ట్రైనర్లుగా ప్రాణేశాచారి, ప్రభాకర్ పాల్గొన్నారు.

పీజీఆర్ఎస్లో ధరఖాస్తులు స్వీకరణ

రుద్రవరం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త: మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో ప్రజల నుండి ఆరు ధరఖాస్తులు స్వీకరించినట్లు తహశీల్దార్ నాగవీణ తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సమస్యలపై ఆర్జీలు సమర్పించిన వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తానని ఆమె హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ చంద్రశేఖరయ్య, ఎంపీడీవో భాగ్యలక్ష్మీ, వివిధశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేద్దాం..

చాగలమర్రి రూరల్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త : రాజ్యాంగ పితామహుడు, దళితుల ఆరాధ్య దైవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని గ్రామాలలో, మండల కేంద్రాలలో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని మాలల సంక్షేమ అభివృద్ధి సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు కమటం నాగేష్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వివిధ మతాలు, వివిధ కులాల వారు ప్రజాస్వామ్య వ్యవస్థలో భిన్నత్వంలో ఏకత్వంగా భారతదేశంలో ఉండగా, కులాలను మతాలను వేరుచేసి దళితుల మధ్య వర్గ విభేదాలు సృష్టించడం తగదని అన్నారు. అంబేద్కర్ ఒక కులానికి ఒక మతానికే కాదు అందరివాడని ఆయన తెలియజేశారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ చేసిన సేవలను స్మరించుకుంటూ జయంతి ఉత్సవాలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

15న బనగానపల్లెలో మిమిక్రీ అండ్ మ్యాజిక్ షో

బనగానపల్లె, ఏప్రిల్ 13, ప్రభాతవార్త: శ్రీ అరుణ భారతి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన మిమిక్రీ అండ్ మ్యాజిక్ షో కార్యక్రమం నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షులు, బనగానపల్లె మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి తెలిపారు. పట్టణంలోని బిసి గుర్రెడ్డి కాలనీ లోని ప్రియదర్శిని స్కూల్ ఎదురుగా బుధవారం సాయంత్రం 6 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. సంబంధించిన కరపత్రికలను బిసి రాజారెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్కు చెందిన ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్, కళారత్న అవార్డు గ్రహీత జీవీఎన్ రాజు, ప్రముఖ మెజీషియన్ అలి ముఖ్య అతిథులుగా హాజరై ప్రేక్షకులను అలరిస్తారని తెలిపారు. జీవీఎన్ రాజు గత నాలుగు దశాబ్దాలుగా దేశ, విదేశాలలో 6 వేలకు పైగా ప్రదర్శనలు ఇచ్చారని, మెజీషియన్ అలి 35 సంవత్సరాల కాలంలో 8 వేలకుపైగా ప్రదర్శనలు నిర్వహించారని వివరించారు. కార్యక్రమానికి హాజరయ్యే మహిళల కోసం ప్రత్యేకంగా కూర్చునే ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలందరూ పెద్ద సంఖ్యలో హాజరై మిమిక్రీ, మ్యాజిక్ షోను ఆస్వాదించాలని కోరారు. యనకండ్ల బిసి బాల తిమ్మారెడ్డి, బలరామయ్య, బొబ్బల మహేశ్వర్ రెడ్డి, జ్యోతిష్యం వెంకటరాముడు, మక్బుల్ హుస్సేన్, నుసి విష్ణువర్ధన్ రెడ్డి, టిఎన్ఆర్ గోపాల్ రెడ్డి, బచ్చు భాస్కర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లో చేరుద్దాం-విద్యారంగాన్ని కాపాడుదాం..



కౌతాళం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త : ఉపాధ్యాయుల ఫెడరేషన్ (యుటిఎఫ్) రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కౌతాళం మండలంలోని రౌడూరు, ఉప్పర హాల్ గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు మరియు కొన్ని కుటుంబాలను సందర్శించి, ప్రభుత్వ బడుల్లోనే పిల్లలను చేర్పించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. "ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం - ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందాం" అనే నినాదంతో కరపత్రాలు పంపిణీ చేయడం, కరపత్రాలను అతికించడం ద్వారా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా రౌడూరు మరియు ఉప్పర హాల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. హనుమంతప్ప, రంగన్న మాట్లాడుతూ, వచ్చే విద్యాసంవత్సరంలో విద్యార్థుల సంఖ్యను మరింత పెంచేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది రషీద్, నారాయణప్ప, వీరమ్మ, నందిని, నన్నే ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాల ప్రారంభంతో ప్రజలకు ఉపశమనం



ఎమ్మిగనూరు టౌన్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త: ఎమ్మిగనూరు పట్టణంలోని వైయస్సార్ సర్కిల్, శ్రీనివాస్ థియేటర్ ఎదురుగా, అలాగే సోమేశ్వర సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాలను వైస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కె.రాజీవ్ రెడ్డి మరియు రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. మండుతున్న ఎండల్లో ప్రజలకు చల్లని తాగునీరు అందించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమం స్థానికంగా మంచి స్పందన పొందింది. పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రయాణికులు, కార్మికులు, పాదచారులకు ఈ చలివేంద్రాలు ఉపశమనం కలిగిస్తున్నాయి. ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే స్పందించే నాయకత్వానికి ఇది మంచి ఉదాహరణగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు. ప్రజల సేవలో ఎల్లప్పుడూ ముందుండే నాయకులుగా రాజీవ్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి మరోసారి తమ సేవా భావాన్ని చాటుకున్నారని కొనియాడారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని స్థానికులు కోరారు. వైస్సార్సీపీ నియోజకవర్గ నాయకులు ఎంపీపీ కేశన్న,మున్సిపల్ మాజీ చైర్మన్ బుట్టా రంగయ్య,రియాజ్,షబ్బీర్,సునీల్, కార్యకర్తలు, వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

డిగ్రీ సెమిస్టర్ ఫలితాలలో రావుస్ జయభేరి..



ఎమ్మిగనూరు రూరల్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త : డిగ్రీ సెమిస్టర్ ఫలితాలలో రావుస్ విద్యార్థుల ఎమ్మిగనూరు టౌన్ టాపర్గా ఉత్తమ ఫలితాలు సాధించడంలో రావుస్ కళాశాల సొంతమని రావుస్ సీఈఓ తిరుమల రెడ్డి తెలిపారు. రావుస్ సీఈఓ తిరుమలరెడ్డి మాట్లా డుతూ ఇటీవల రాయలసీమ యూనివర్సిటీ విడుదల చేసిన మొదటి సెమిస్టర్ హానర్స్ కోర్స్ ఫలితా లలో పట్టణంలోని రావుస్ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు విజయభేరి మోగించారు. బీఎస్సీ జువాలజీ గ్రూపులో డి. విశాల 8.74,జి.సాయి కీర్తన 8.13, బిఏ పొలిటికల్ సైన్స్ హానర్స్ గ్రూపు లో, బి.ఆస్మా 8.02 బీకాం హానర్స్ గ్రూపులో,హెచ్. తా సిన్ 8.01,బీఎస్సీ బోటనీ హానర్స్ గ్రూపులో జి. శశికళ7.36, బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ హానర్స్ గ్రూపులో బి. మహాదేవి 7.67, బీఎస్సీ మ్యాథమెటిక్స్ హానర్స్ గ్రూపులో ఈ. చందు7.90,బిబిఏ హానర్స్ గ్రూపులో బి. లక్ష్మి 6.44,బిఏ హిస్టరీ హానర్స్ గ్రూపులో కె. ఐషా 6.72, బీఎస్సీ జువాలజీ హానర్స్ గ్రూపులో బి.స్వాతి8.53, ఏ. పుష్పావతి 8.29, బీఎస్సీ కంప్యూటర్ హానర్స్ గ్రూపులో కే.మానస 8.09, ఇందు 7.97, బీకాం హానర్స్ గ్రూపులో ఎం.అశ్విని 7.48, బి.మహాలక్ష్మి 7.43, బిఏ పొలిటికల్ సైన్స్ హానర్స్ గ్రూపులో ఏం.సాయి వైష్ణవి 7.56, కె. సుమలత 6.56, బీఎస్సీ బోటనీ హానర్స్ గ్రూపులో బి.ఊర్మిళ 6.96, మెహరా6.95, బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ గ్రూపులో బి.గణేష్ నాయుడు6.62, జి.పల్లవి 6.34, బీఎస్సీ మ్యాథమెటిక్స్ హానర్స్ గ్రూపులో బి. అంజలి6.97, బి బి ఏ హానర్స్ గ్రూపులో ఎన్. ధరణి 6.30, బి ఏ హిస్టరీ హానర్స్ గ్రూపులో యస్.ముస్కాన్ 6.70, గ్రూప్ టాపర్లుగా నిలిచారు.మొదటి సెమిస్టర్ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల సీఈఓ తిరుమలరెడ్డి సిఓఓ సుజనా రెడ్డి అకాడమిక్ డీన్ వీరేష్, కళాశాల ప్రిన్సిపల్ ఇర్ఫాన్, ప్రోగ్రాం ఇన్చార్జి విజయ్ కుమార్,సీనియర్ అధ్యాపకులు గోరంట్ల, నరసింహులు, నూరుల్లా, వీరేష్, రాఘవేంద్ర, ధనుంజయ, గోవిందు ప్రత్యేకంగా అభినందించారు.

ఆర్డబ్ల్యూఎస్ ఏఈపై కలెక్టర్కు ఫిర్యాదు

ఎమ్మిగనూరు టౌన్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త: ఎమ్మిగనూరు మండలం కడివెళ్ళ గ్రామంలోని ఎస్సి కాలనీలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండటంతో సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్పై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసారు.ఈ మేరకు స్థానికుడు గోనెపోగు రాజశేఖర్ లిఖితపూర్వకంగా అర్జీ సమర్పించారు. అర్జీలో రాజశేఖర్ పేర్కొన్న వివరాల ప్రకారం, జల్ జీవన్ మిషన్ కింద కాలనీలో తాగునీటి పనులు పూర్తి అయినా వాస్తవానికి ఇళ్ల వరకు నీరు చేరడం లేదని తెలిపారు. కాలనీకి ఏర్పాటు చేసిన ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ తక్కువ ఎత్తులో మరియు దూరంగా ఉండటంతో నీటి ఒత్తిడి సరిగా లేకపోవడం వల్ల కొళాయిల వరకు నీరు రావడం లేదని పేర్కొన్నారు.ఈ సమస్యపై పలుమార్లు ఆర్డబ్ల్యూఎస్ ఏఈని సంప్రదించినప్పటికీ స్పందన లభించలేదని, అలాగే పీజీఆర్ఎస్లో చేసిన ఫిర్యాదులను కూడా మూసివేస్తున్నారని ఆరోపించారు. జల్ జీవన్ మిషన్ పనులు సక్రమ పర్యవేక్షణ లేకుండా నిర్లక్ష్యంగా నిర్వహించారని పేర్కొన్నారు. ప్రస్తుతం కాలనీ ప్రజలు దూర ప్రాంతాల్లోని బోరు బావులపై ఆధారపడాల్సి వస్తోందని, తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ ఏఈపై చర్యలు తీసుకోవడంతో పాటు, ఎత్తైన ప్రదేశంలో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కలెక్టర్ను కోరారు. ఈ అంశంపై అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

కొలనుభారతి క్షేత్రంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు

కొత్తపల్లి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త: నల్లమల అడవుల్లో వెలసిన కొలనుభారతి క్షేత్రంలో కొలనుభారతి అమ్మవారికి సోమవారం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఛారుఘోషిని నది జలాలతో జలాభిషేకం, కుంకుమార్చన, పుష్పార్చన, మంగళహరతి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చి అమ్మ వారిని దర్శించుకొని కాయకర్పూరాలు సమర్పించారు. సప్తశివాలయాలను దర్శించుకొని చిన్నారులకు వారి తల్లిదండ్రులు ఆలయ అర్చకుల సమక్షంలో బీజాక్షరాలతో అక్షరాభ్యాసకార్యక్రమం నిర్వహించారు.

ఎవి నారాయణరెడ్డి, జయసుధ లకు ఘనసన్మానం

పాములపాడు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త: పాములపాడు మండలం భానకచర్ల గ్రామానికి గత ఐదు సంవత్సరాలుగా సర్పంచ్గా కొనసాగిన ఆవుల జయసుధ, పారిశ్రామిక వేత్త ఎవి నారాయణరెడ్డి దంపతులకు సచివాలయ ప్రత్యేక అధికారి రవిశంకర్, పంచాయితీ కార్యదర్శి రత్నస్వామి, వీఆర్వో మద్దిలేటి, సచివాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల్లో ఎవి నారాయణరెడ్డి, జయసుధలు తమ పలుకుబడిలు ఉపయోగించి గ్రామాభివృద్ధికి ఎంతగానో కృషిచేశారన్నారు. ప్రధాన రహదారి వెడల్పు, గ్రామంలో సీసీ రోడ్లు, మైనార్టీల కాలనీల్లో సీసీ రోడ్లు, పాఠశాల కాంపౌండ్వాల్, ఆట వస్తువులు, ఫర్నిచర్, పాఠశాల అభివృద్ధి కొరకు కృషిచేశారని తెలిపారు. పారిశ్రామిక వేత్త భానకచర్ల సొంత గ్రామం కావడం గ్రామప్రజలకు అదృష్టంగా భావించాలన్నారు. భవిష్యత్తులో గ్రామానికి వారు మరిన్నిసేవలు చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరసింహులు, వెలుగోడు ఎంపీపీ లాలం రమేష్, పువ్వాడి భాస్కర్, డా.రఫీక్, ఓబుల్రెడ్డి, కృష్ణారెడ్డి, బండి వెంకటేశ్వర్లు, హోటల్ కృష్ణ పాల్గొన్నారు.

మహానందిలో కాశీ ఆశ్రమవాసి పూజలు

మహానంది, ఏప్రిల్ 13, ప్రభాతవార్త: మహానందీశ్వరస్వామి సన్నిధిలో కాశీ ఆశ్రమవాసి బాబు స్వామి పూజలు నిర్వ హించారు. సోమవారం మహానందికి వచ్చిన ఆయన శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వర స్వామి వారికి ప్రత్యేకపూజలు నిర్వ హించారు. అర్చకులు జనార్ధన్స్వామి వార్లు ప్రసాదాలను అందజేసి ఆశీర్వాదం చేశారు. ఆదర్శరైతు అల్లినగరం మహబూబ్ ఉశేని ఉన్నారు.

అంగన్వాడీ కేంద్రాల అయాపోస్టులకు ధరఖాస్తులు

బండిఆత్మకూరు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఐదు గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో ఖాళీ ఉన్న అయా పోస్టులకు అర్హత గల వారు ధరఖాస్తుచేసుకోవాలని సూపర్వైజర్ రమాదేవి తెలిపారు. ఆమె మాట్లాడుతూ సంతజూటూరులో బీసీ-బి, కడమలకాల్వలో బీసీ-ఏ, నారపురెడ్డి చెంచుగూడెంలో ఎస్టీ, ఈర్నపాడులో ఓసీ, ఏ కోడూరులో ఓసీ రిజర్వేన్లు ఉన్నాయని అయా గ్రామాల రిజర్వేషన్ల వారిగా ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇందుకోసం తప్పనిసరిగా పదవతరగతి పాస్ అయి ఉండాలన్నారు. 1-07-2025 నండి 21 నుండి 35 సంవత్సరాల మధ్య వయసు ఉండాలన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా వివాహితులై ఉండాలన్నారు. అర్హతలు గల వారు రిజర్వేషన్ల వారిగా ధరఖాస్తు చేసుకోవాలన్నారు.

అయా పోస్టులకు ధరఖాస్తులు స్వీకరణ

రుద్రవరం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త: రుద్రవరం మండలంలోని వెలగలపల్లి ఎస్సీ-2, చిన్నయ్యస్వామి చెంచుగూడెం ఎస్టీ, తిమ్మనపల్లి ఎస్సీ-3, ముత్తలూరు బీసీ-ఏ2, దాసరిపల్లి ఎస్టీ గ్రామాల్లో గల అరుగురికి అయా పోస్టుల ఖాళీలకు సంబంధించి అర్హతగల అభ్యర్థుల నుండి సీడీపీవో అదేశాల మేరకు ధరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఐసీడీఎస్ సూపర్వైజర్ రషీదా బేగం సోమవారం తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ అయా పోస్టులకు ధరఖాస్తుచేసుకునే వారు తప్పనిసరిగా పదవతరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఒకవేళ పదవతరగతి ఏవరు లేనిచో ఎక్కువ చదువు చదివి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. అభ్యర్థినిలు 1-07-2025 నుండి 21 సంవత్సరాల వయసు నుండి 35 సంవత్సరాలలోపు ఉండాలన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా వివాహితురాలై ఉండాలి. అలాగే స్థానిక నివాసితులై ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీ జనవాసా ప్రాంతాల్లో అభ్యర్థులు 21 సంవత్సరాలు వయసు నిండిన వారు అలాగే లేనిచో దిగువ వయసు 18 సంవత్సరాలు నిండిన వారిని పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు అంగన్వాడీ అయా పోస్టులకు జతపరచాల్సిన ధృవపత్రాలు పుట్టినతేది, వయసు ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రాలు, ఎస్సీ అభ్యర్థులు ప్రభుత్వ ఉత్వర్వుల సంఖ్య 7 తేది 18-04-2025 ప్రకారం వారి యొక్క కులం ఏగ్రూప్కు వర్తిస్తుందో తెలియజేస్తున్న ధృవీకరణ పత్రం తెలియజేయాలన్నారు. మరింత సమాచారం కొరకు ఐసీడీఎస్ సూపర్వైజర్ను సంప్రదించాలన్నారు.

మతిచెడి మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఇసాక్ బాషా



కర్నూలు విద్య, ఏప్రిల్ 13, ప్రభాతవార్త: బ్రహ్మణ సమాజాన్ని కించపరిచేలా వ్యాఖ్యాలు చేసిన వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ ఇసాక్ బాషా వెంటనే తమ వ్యాఖ్యాలను వెనక్కుతీసుకోవాలని లేనిపక్షంలో బ్రహ్మణుల నుండి తీవ్ర నిరసన ఎదుర్కొవాల్సి వస్తుందని ఏపీ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర మాజీ అధ్యక్షులు వెంకటరామరాజు హెచ్చరించారు. నంద్యాల పట్టణంలో నిన్న జరిగిన జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవంలో ఇసాక్ బాషా పాల్గొని బ్రహ్మణులపై విమర్శలు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్సీ ఇసాక్ బాషా బ్రహ్మణ సమాజానికి బహిరంగా క్షమాపణలు చెప్పని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా అందోళనలు చేపట్టేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎంకే నాగరాజు, కృష్ణమూర్తి, వసంతకుమార్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఉపాధ్యాయులకు గాయాలు



కొత్తపల్లి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఉపాధ్యాయులకు గాయాలైన సంఘటన మండల పరిధిలోని శివపురం గ్రామ సమీపంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు శివపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు షాహిన్షా, ఖాజామొద్దిన్లు ద్విచక్రవాహనంపై ఆత్మకూరు నుండి సోమవారం పాఠశాలలో విధులు నిర్వహించేందుకు వెళ్తుండగా శివపురం గ్రామ సమీపంలో అకస్మాత్తుగా గొర్రెలమంద అడ్డురావడంతో ద్విచక్రవాహనం అదుపుకాక కిందపడింది. దీంతో షాహిన్షా అనే ఉపాధ్యాయుడికి రక్తగాయాలు కాగ, ఖాజామొద్దిన్ అనే ఉపాధ్యాయుడికి తల తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలోకి వెళ్లారు. వెంటనే స్థానికులు 108 ద్వారా ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ ప్రథమచికిత్స అందించిన తరువాత మెరుగైన వైద్యం కోసం కర్నూలు ఆసుపత్రికి తరలించారు.

దేవరకు ముస్తాబవుతున్న రుద్రవరం గ్రామం

రుద్రవరం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త: మండల కేంద్రం రుద్రవరంలో ఈనెల 20,21 తేదిల్లో నిర్వహించే పెద్దమ్మ తల్లి జాతర మహోత్సవానికి ముందస్తుగా ముస్తాబవుతున్న రుద్రవరం గ్రామం. ఇందులో భాగంగా జాతరకు కృషిచేస్తున్నటువంటి వారు ప్రయాణి కులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా బయలు ప్రదేశాల్లో బస్షెల్టర్లను, అమ్మవారి చుట్టు ప్రాంగణంలో జాతర సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అయా ప్రాంతాలను ప్రోక్కులైన్లతో ముందస్తుగా దేవర కమిటీ సభ్యులు, గ్రామస్థులు బయలు చేశారు. రుద్రవరం గ్రామంలో ప్రజలందరు పెద్దమ్మతల్లి దేవరను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా చర్యలు చేపడుతున్నట్లు కమిటీ సభ్యులు గ్రామపెద్దలు తెలిపారు.

శ్రీరంగనాథునికి పెరిగిన హుండీ ఆదాయం

తర్తూరు (జూపాడుబంగ్లా), ఏప్రిల్ ,13 ప్రభాతవార్త : జూపాడుబంగ్లా మండలం తర్తూరు శ్రీ రంగనాథస్వామి బ్రహోత్సవాలు ముగిసిన అనంతరం సోమవారం దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ హరిచంద్రారెడ్డి ఆధ్వర్యంలో స్వామి వారి తాత్కాలిక,శాశ్వత హుండీలను లెక్కించారు. హుండీ లెక్కింపులో రూ16,11,871 లు ఆదాయం వచ్చింది. గత యేడాది కంటే ఈ యేడు ఆదాయం రూ.4,90,101 లు పెరిగిందని ఇఓ సాయి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు రమణారెడ్డి, భూమిరెడ్డి సుంకిరెడ్డి, నంద్యాల బాలాజీ ట్రస్టుకు చెందిన మహిళా సేవకులు, దేవాదాయశాఖ సిబ్బంది, గ్రామ ప్రజలు, పోలీసులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబ సభ్యులకు లక్షరూపాయల ఆర్థికసాయం

కొలిమిగుండ్ల, ఏప్రిల్ 13, ప్రభాతవార్త: మండల పరిధిలోని పెట్నికోట గ్రామానికి చెందిన షేక్ మహమ్మద్ రఫీ గత మూడు సంవత్సరాల కిందట అకస్మాత్తుగా మృతిచెందాడు. మృతుడు మహమ్మద్ రఫీ తెలుగుదేశం పార్టీలో మెంబర్గా ఉండడంతో ఆతనికి పార్టీ అదిష్టానం లక్షరూపాయలు మంజూరు చేసింది. మంత్రి బీసీ జనార్థన్రెడ్డి అదేశాల మేరకు కొలిమిగుండ్ల టీడీపీ కార్యాలయంలో సోమవారం మృతుని సోదరుడు మహమ్మద్ హాజీకి లక్షరూపాయల చెక్కును మండల టీడీపీ అధ్యక్షులు మూల రామేశ్వర్రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని నాయకులు తెలిపారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల రామేశ్వర్రెడ్డి,మండల టీడీపీ నాయకుడు విఆర్ లక్ష్మీరెడ్డి, గొంగటి ఉశేన్రెడ్డి, మండల టీడీపీ ప్రచారా కార్యదర్శి శివరామిరెడ్డి, రవిప్రకాష్రెడ్డి పాల్గొన్నారు.

వార్త

బాలికల భవిష్యత్తును తాళితో ముడి వేయవద్దు..!

కోసిగి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త : బాలికల భవిష్యత్తుపై తాళి అనే ముడి వేసి వారి బంగారు భవిష్యత్తును నాశనం చేయవద్దని ఐసిడిఎస్ మంత్రాలయం శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాల విముక్తిపై ప్రచార రథం ద్వారా కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించారు.. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఐసిడిఎస్ పిడి విజయ నేతృత్వంలో సిడిపివో రాజేశ్వరీ ఆధ్వర్యంలో సోమవారం కోసిగిలోని వైఎస్సార్ సర్కిల్ నందు బాల్య వివాహాలు అరికట్టాని కళాజాత, చిరునాటి కల ద్వారా తెలియజేసారు.. ఈ కళాజాత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తహాశీల్దార్ వేణుగోపాల్ శర్మ మాట్లాడుతూ బాలికలు తమ విద్య ద్వారా ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడే సమాజంలో సాంఘీక దురాచారమైన బాల్య వివాహాలు అరికట్టేందుకు వీలవుతుం దన్నారు.. తల్లిదండ్రులు తమ ఆడపిల్లలను భారం అనుకోరాదని, ముఖ్యంగా అంతరిక్షంలోకి మహిళలే దూసుకుని పోతున్నారన్నారు.. కావున బాలికలను పై చదువులు చదివించి ఉన్నతమైన స్థాయిలో ఎదిగే విదంగా బాల్య వివాహాలను అరికట్టే బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరికి ఉందన్నారు.. బాల్య వివాహ విముక్తి ప్రచార రథం ద్వారా కళాజాత బృందాలు పాటలు నాటికలు, నృత్యాల ద్వారా కౌమార గర్భాల వల్ల బాల్య వివాహాల వల్ల వచ్చే నష్టాల గురించి తెలియజేయడం జరుతుందనా న్నరు. సిడిపివో రాజేశ్వరీ మాట్లాడుతూ కౌమార గర్భాల విషయంలో జిల్లాలో రెండో స్థానంలో ఉందని, దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా లోని అన్ని మండలాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు..ఇందులో బాల్య వివాహాలు, కౌమార గర్భం గురించి ప్రజలను ఆకట్టుకోవడంలో మాటల కంటే ఆటపాటల ద్వారా అందరికి అర్థమయ్యే రీతిలో కళాజాత బృందాలు అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు.. ఈ ప్రచార ద్వారా భేటి బచావో.. బేటీ పడావో అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి వారితో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించడం జరుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు కాత్యాయినీ, డిసియు సిబ్బంది నరసింహులు, గీతావాణి, అంగన్‌వాడీ కార్యకర్తలు వరలక్ష్మి, హెప్సిబారాణి, లూసమ్మ, జ్యోతి, నాగలక్ష్మి, భీమలింగమ్మ, దేవి, శైలజ, లత, నాగరత్న, శశిరేఖ, మద్దమ్మ, పద్మ, సువర్ణకుమారి, సంగీత, తిక్కమ్మ, వెంకటమ్మ, ఆశ్రమజ్యోతి, సరిత, లక్ష్మిదేవి, మల్లమ్మ, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు..

బ్రహ్మోత్సవాలకు కెడిసిసి చైర్మన్‌కు అహ్వానము

కోవెలకుంట్ల, ఏప్రిల్ 13, ప్రభాతవార్త : ఈనెల 26 నుండి జరుగనున్న శ్రీపాండరంగ స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కోవెలకుంట్ల కెడిసిసి బ్యాంకు చైర్మన్ గువ్వల సుబ్బారెడ్డిని పాండురంగ స్వామి దేవాలయ దర్మకర్త గుద్దెటిచిన్నవెంకటసుబ్బారెడ్డి వైస్ చైర్మన్ కర్రిమద్దెల నాగేంద్రకుమారులు అహ్వానించారు. సోమవారము చైర్మన్ వ్యక్తి గత కార్యాలయంలో దేవాలయ చైర్మన్, వైస్‌చైర్మనలు కెడిసిసి చైర్మన్ గువ్వల సుబ్బారెడ్డిని కలిసి అహ్వాన పత్రికను అందించారు. అకార్యక్రమాలు శింగారెడ్డిగారి రాంమోహన్‌రెడ్డి ఉన్నారు.

బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్

హాలహర్వి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త; హాలహర్వి మండల తహసీల్దార్‌గా బి.నారాయణరెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో అదే కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారంగా పనిచేస్తున్న లక్ష్మీనారాయణ ఇన్‌చార్జి తహసీల్దార్‌గా పనిచేశారు. ఆయన స్థానంలో బనగానపల్లె తహసీల్దార్ బి.నారాయణరెడ్డిని హాలహర్వి తహసీల్దార్‌గా జిల్లా అధికారులు నియమించారు. హాలహర్వి తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన బి.నారాయణరెడ్డిని కార్యాలయంలో సిబ్బంది స్వాగతం పలికి సన్మానం చేశారు. డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఆర్ఎస్ డీటీ బ్రహ్మయ్య, ఆర్ఐ రాజశేఖర్, ఆయా గ్రామాల వీఆర్వోలు పాల్గొన్నారు.

ఏపి వివోఏ ఉద్యోగుల సమస్యలపై సిఐటియు నిరసన

కోడుమూరు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త : ఏపి వివోఏ ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సోమవారం స్థానిక వెలుగు కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు వీరన్న మాట్లాడుతూ ఏళ తరపడి వివోఏలుగా పనిచేస్తూ చాలి చాలని వేతనాలతో ప్రభుత్వం నిర్దేశించిన పనులను కొనసాగిస్తున్నారన్నారు. వీరికి తగ్గ గుర్తింపును మాత్రం పాలక ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. అంతే గాక వారి చేసిన పనులకు తగ్గట్టుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించడం లేదని అందుకే ఆ వేతనాలను వెంటనే చెల్లించడమే గాక హెచ్‌ఆర్ పాలసీని కల్పించాలని డిమాండ్ చేశారు. పది లక్షల రూపాయల దాగా గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. మహిళలకు సంబంధించి అభయ హస్తం డబ్బులు తర్వాత స్వావలంబన డబ్బులతో పాటు మహిళా మార్టుకు పెట్టిన డబ్బులను కూడా వెనక్కి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విధంగా పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రంను సిఐటియు నాయకులు వీరన్నతో పాటు వివోఏలతో కలిసి వెలుగు అధికారులకు వినతి పత్రంను అందజేశారు. వివోఏ సంఘం సభ్యులు మారెప్ప, మధు, రామచంద్రుడు, ఉమాదేవి, సౌజన్య, కళ్యాణి, హబీబాలు ఉన్నారు.

జిల్లాస్థాయిలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు సన్మానం

క్రిష్ణగిరి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త : జిల్లా స్థాయి క్రీడాభారతి కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనపరిచిన కంభాలపాడు విద్యార్థులను సోమవారం రోజు పాఠశాల సిబ్బంది,ఇన్‌ఛార్జ్ హెడ్మాస్టర్ నాగ మణి విద్యార్థులకు సన్మానం చేశారు. వారు మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు మెరుగైన ఆటతీరు కనపరిచి జిల్లాపోటీల్లో విజయం సాధించడం ఎంతోగర్వకారణం అన్నారు. వీరు మరిన్ని విజయాలు సాదించి ఆటల పోటీల్లో మంచి ఉన్నతి స్థితికి చేరుకోవాలని అకాంక్షించారు. వీరిని మంచి తోడ్పాటు అందించి ఆటలో మెళుకులు నేర్పించి వీరి విజయానికి కారుకులు అయినటువంటి వ్యాయమ ఉపాద్యాయుడు లక్ష్మణ్‌కు అభినందనలు తెలియజేశారు.

కంభాలపాడులో సుంకులమ్మ దేవర ఉత్సవాలు

క్రిష్ణగిరి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త : మండల పరిదిలోని కంభాలపాడు గ్రామంలో సుంకులమ్మ దేవర ఉత్సవాలు సోమవారం రోజు ప్రారంభం అయినాయి. ఈ ఉత్సవాల సందర్భంగా సుంకులమ్మ, కర్రెమ్మ దేవర విగ్ర హమూర్తులకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. సారె,చీర పుసుపు, కుంకుమ, గాజులులతో అలంకరించారు. వేదపండితులు విశేష పూజల అనంతరం భక్తుల దర్శనానికి అనుమతించారు. మంగళవారం రోజు బోనాలతో సమర్పించడంతో ఉత్సవాలు ముగుస్తాయని గ్రామపెద్దలు, ఉత్సవ కమీటీ సభ్యులు తెలిపారు. ఈ దేవర ఉత్సవాలకు పాల్గోన న్న భక్తాదులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమంను నిర్వహించారు.

దమ్మంటే అసత్య ఆరోపణలు నిరూపించండి..?

: అవిశ్వాస తీర్మాణంపై మండిపడ్డ తోకల కృష్ణారెడ్డి

జూపాడుబంగ్లా, ఏప్రిల్ 13, ప్రభాతవార్త : తనపైన చేసిన ఆరోపణలు నిరూపించగలరా అంటూ మండల పరిషత్తు ఉపాధ్యక్షులు తోకల కృష్ణారెడ్డి (వైకాపా) ఎంపిటిసి సభ్యులకు సవాల్ విసిరారు. వైకాపా పార్టీకి చెందిన తోకల కృష్ణారెడ్డిని మండల ఉపాధ్యక్ష పదవి నుండి తొలగించాలని ఎంపిటీసీ సభ్యులు మిద్దె నీలమ్మ, టి వెంకట రమణ్మ, ఎం వెంకటమ్మ,కృపాకర్, కె సుజాత, డి నాగమణిలు ఈ నెల 9 వతేదిన ఆత్మకూరు ఆర్డీఓకు వినతి పత్రం అందజేశారు.మండలాభివృద్దికి అడ్డుపడుతున్నారని, ప్రజలకు అందుబాటులో లేరని, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎటువంటి సహాకారం లేదని ఆర్డీఓకు ఇచ్చిన అవిశ్వాస తీర్మాణంలో సభ్యులు పేర్కోనడం విచారకరమన్నారు. తనపై అవిశ్వాస తీర్మాణం పెట్టుకొండి కాని, అసత్యపు ఆరోపణలు చేయడం మంచిపద్దతి కాదని సభ్యులపై ఆయన మండిపడ్డారు. ఎంపిటిసి సభ్యులు చేసిన ఆరోపణలపై అధికారులు ఎలాంటి విచారణ చేయకుండా మే 2 వతేదిన అవిశ్వాస తీర్మాణ సమావేశం నిర్వహిస్తున్నట్లు తనకు నోటీసు పంపారన్నారు. అసత్యపు ఆరోపణలను రుజువు చేయాలని లేదంటూ తాను కోర్టును ఆశ్రయించనున్నట్లు కృష్ణారెడ్డి హెచ్చరించారు. మండల వైకాపా నాయకులు కోసిగి తిరు మలేశ్వరరెడ్డి, మద్దిలేటి రెడ్డి(నానిరెడ్డి), వెంకట రమణారెడ్డి, వైవి రమణ, నక్కా మల్లికార్జున, దినేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు పోషణ్ పక్వాడా: సూపర్‌వైజర్



జూపాడుబంగ్లా, ఏప్రిల్ 13, ప్రభాతవార్త : మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని కాశనగర్‌లో అంగన్‌వాడీ టీచర్ సురేఖా ఆధ్వర్యంలో సోమవారం పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అనురాధ మాట్లాడుతూ పిల్లలు, మహిళలో పోషకాహార లోపాన్ని అరికట్టడానికి, ఆరోగ్యకరమైన పోషకమైన ఆహారాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమమే పోషణ పక్షోత్సవమన్నారు. రెండున్న సంవత్సరాలలోపు పిల్లలను ఎట్టి పరిస్థితుల్లో సెల్ ఫోనుకు, టివిలో వచ్చే కార్యక్రమాలకు అలవాటు పడకుండా చూసుకోవాలన్నారు. పిల్లలను ఆటలకు అలవాటు చేయడం వల్ల మెదడు పెరుగుదలవుతుందన్నారు. ఫాస్టుపుడ్‌కు అలవాటు చేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో గర్బిణీలు, చిన్నారులు, ప్రజలు పాల్గొన్నారు.

నూతన శ్రీసుంకులమ్మ ఆలయ జీర్ణోద్దరణకు భూమి పూజ

పత్తికొండ, ఏప్రిల్ 13, ప్రభాతవార్త: మండల పరిదిలోని నలకదొడ్డి గ్రామంలో శ్రీ సుంకులమ్మ ఆలయ జీర్ణోద్దరణకు గ్రామస్తులు బత్తిన లక్ష్మినారాయణ, టిడిపి తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తిన లోక్‌నాథ్, టిడిపి గ్రామ అధ్యక్షుడు బత్తిన రాజశేఖర్ భూమి పూజ చేశారు. దాదాపు రూ. 30 లక్షలతో అమ్మవారి ఆలయం నిర్మిస్తున్నట్లు వారు తెలిపారు. నరసింహ్మారెడ్డి, రఘుశేఖర్, బత్తిన హారివర్ధన్, మల్లికార్జున, శ్రీను, దశరథ, రామలింగప్ప పాల్గొన్నారు.

పరమ పవిత్ర త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

వెలుగోడు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త: పట్టణంలోని పలు కాలనీలలో త్రైతైత సిద్ధాంత..ప్రభోద సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక చింతలపల్లి కమిటీ ఆధ్వర్యంలో శ్రీపరాభవ నామ సంవత్సర శ్రీరామనవమి పండుగను పరుష్కారించుకొని సోమవారం త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రభోదానంద యోగీశ్వరులు రాసిన త్రైతసిద్ధాంతల భగవద్గీత మరియు 100 రకాల గ్రంధాలను ప్రచారం చేశారు. ఈ ధర్మ ప్రచారంలో శ్రీరామ అంటే అర్థాలను వారు వివరించారు. త్రైసిద్ధాంతం ప్రభోద సేవా సమితి ఇందూ విజ్ఞాన వేదిక.. చింతలపల్లి కమిటీ, ఆత్మకూరు సభ్యులు ప.పుల్లారెడ్డి, నాగమద్దిలేటి, నాగలక్ష్మమ్మ, మనోహార్,సంజీవ, పార్థసారథి, నాగశేషన్న, కృష్ణవేణి పాల్గొన్నారు.

పివిపి గ్రూపుల్లో సిబ్బందికి రూ లక్ష బోనస్

నంద్యాల, ఏప్రిల్ 13, ప్రభాతవార్త ప్రతినిధి : నంద్యాల పట్టణంలోని ప్రముఖ ప్రవేటు సంస్థ అయిన పివిపి గ్రూపు సంస్థతనకు వచ్చిన అదాయంలో సంస్తకోసం నిత్యము శ్రమించిన సినియార్టి సిబ్బందికి రూ 100000 బోనస్ రూపములో అందించారు. పట్టణములోని పివిపి గ్రూపు చాలా కాలంగా పని చేస్తుంది అయితే కరోనా సమయంలో సిబ్బందితో పాటు ఎంతో మందికి నిత్యఅన్నదానము మందులు అందించిన పివిపి గ్రూపు చైర్మన్ పబ్బతి వేణుగోపాల్ సోమవారము ఉన్నటుండి తన సంస్థ కోపం నిత్యము శ్రమించిన 11 మంది సినియార్టి సిబ్బందికి రూ లక్ష ప్రకారము బోనస్‌గా ప్రకటించి అందించారు.ఈమొత్తం 11లో 20వేల రూపాయలను తన సిబ్బంద్కిఇ వేణుగోపాల్‌అందించడము పట్ల సిబ్బంది హార్షము వ్యక్తం చేశారు.

మంత్రిని కలిసిన బార్ అసోషియేషన్ నాయకులు

నంద్యాల, ఏప్రిల్ 13,ప్రభాతవార్తప్రతినిది : నంద్యాల పట్టణంలో గత రాత్రి వరకు జరిగిన బార్ అసోషియేసన్ ఎన్నికల్లో విజయం సాదించిన నాయకులు సోమవారము ఉదయం న్యాయ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్‌ను, తెలుగుదేశం పార్టి జిల్లాక్యాదర్శి యన్‌యండి పిరోజ్‌ను మర్యాద పూర్వకముగా కలిశారు. అద్యక్షలుగ ఎన్నికైన ప్రముఖ న్యాయవాది గోపిశెట్టి వెంకటప్రసాదా మిరయు వారి బృందము మంత్రికి శుబాకాంటలు తెలియ చేశారు. ఈసందర్భముగ మంత్రి మాట్లాడుతూ బార్ అసోషియేసన్ అబివృద్ధికి , న్యాయవాదుల సంక్షేమానికి ప్రభుత్వంనుంచి పూర్తి సహాకారము ఉంటుందని మంత్రి చెప్పారు.

వైసిపి కార్యకర్తలకు అండగా ఉంటా..

నంద్యాల, ఏప్రిల్ 13, ప్రభాతవార్త ప్రతినిధి : నంద్యాల పట్టణంలోని వైయస్‌అర్సి కార్యకర్తలకుఅండగా ఉంటామని మాజీ యంయల్‌ఎ శిల్పారవిచంద్రకిశోరురెడ్డి,ఎమ్మెల్సీ ఇస్సా కుబాషలు అన్నారు. సోమవారము పట్టణంలోని పలువురి వైసిపి కార్యకర్తల ఇళ్ల వద్దకు వెళ్లి ఎవరు అదౌర్య పడవద్దు ఓవరికి ఏమి అవద వచ్చిన తనదృష్టికి తీసుకుని రావాలని చెప్పారు. మీలో మీరు కుళ్లకుంటు అదౌర్యపడ వద్దని చెప్పారు. తానతో పాటు పారిట్ట మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

మద్యం తాగు లారీ నడిపిన వ్యక్తికి జైలు శిక్ష

కోవెలకుంట్ల, ఏప్రిల్ 13, ప్రభాతవార్త : మద్యము సేవించి సిమెంటు లారీ నడుతున్న వ్యక్తి బనగానపల్లె జర్జి ఒకనెల జైలు శిక్ష విదించినట్లు యస్ఐ మల్లికార్జునరెడ్డి చెప్పారు. వివరాల మేరకు తమిళనాడు చెందిన వీరప్పన్ అనే వ్యక్తి మమా సిమెంటు లారీ నడుతున్నాడు అతని లారీ లోడు వేసుకుని మద్య తాగి నడపుతుండగా డ్రక్కన్ డ్రైవ్ కేసులు దొరకడము అతనిని బనగానపల్లె కోర్టులోహజరుపరచగా జర్జి ఒక నెల జైలు శిక్ష రూ 2000 జరిమాన విదించినట్లు యస్ఐ చెప్పారు.

వైభవంగా కట్టెల తిప్పన్న తాత రథోత్సవం

ఆస్పరి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త: మండల పరిధిలోని చిగిలి గ్రామంలో కొలిచేవారికి కొంగుబంగారంగా వెలసిన శ్రీగిరి కట్టెల తిప్పన్న తాత రథోత్సవం సోమవారం ఆలయ ధర్మకర్త రఘునందరెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం స్వామివారి ఆలయంలో అర్చకులు తిప్పన్న తాతకు పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి గంగపూజ, ఆకుపూజ, కుంకుమార్చన, పుషాభిషేకం, పంచామృతాభిషేకం, మహ మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారి ఉత్సవ విగ్రహాలను మేళతాళాలతో తీసుకు వచ్చి రథోత్సవంలో కూర్పోబెట్టి స్వామివారి నామస్మరణతో భక్తుల మద్య రథోత్సవాన్ని ఈశ్వరస్వామి దేవాలయం వరకు లాగి అక్కడ పూజులు చేసి తిరిగి యధాస్థానానికి చేరుకుంది. ఈ రథోత్సవాన్ని తిలకించడానికి చుట్టుప్రక్కల గ్రామాలైన బిణిగేరి, తంగరడోన, శంకరబండ, నగరూరు గ్రామాల నుండి భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. మాజీ సర్పంచ్ జయమ్మ, ఎంపిటిసి రాధాకృష్ణ, ఆలయ ధర్మకెర్త రఘునొందరెడ్డి, నాగేశ్వరరావు, మూలింటి చంద్రశేఖర్ చౌదరి, మల్లేష్‌గౌడ్, ప్రభాకర్, రామదాసుచ వెంకటేష్, గుండ్ల ప్రభాకర్,వేణు, యువరాజు, శంకర్, మునిస్వామి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

చేయి చేయి కలిపి.. రస్తాను బాగు చేసుకున్నారు..

హొళగుంద, ఏప్రిల్ 13, ప్రభాతవార్త; హొళగుంద నుంచి నాగరకన్వి, హొన్నూరుకు వెళ్లే రస్తాను సోమవారం రైతులందరూ కలిసి చేయి చేయి కలిపి రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు. రోడ్డు మరమ్మతుకు మాజీ సాగు నీటి సంఘంఅధ్యక్షుడు హెచ్.శివన్నగౌడ్ తనవంతుగా ఐదు ట్రాక్టర్లను రోడ్డు మరమ్మతుల కోసం వదిలారు. మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి ఈ.గోవింద్‌గౌడ్ రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని రోడ్డు మరమ్మతుల కోసం అందించారు. ఎన్నో ఏళ్ల నుంచి మరమ్మతుకు నోచుకోని రోడ్డును రైతులు 10 ట్రాక్టర్లను పోగు చేసుకుని గుంతలను పూడ్చి రోడ్డు కు మరమ్మతు చేశారు. రైతులు మాట్లాడుతూ పెద్దరైతు సజ్జ సత్యనారాయణరాజు ఉచితంగా మట్టిని ఇవ్వడం వల్ల చందాలు, విరాళాలు పోగు చేసుకుని 10 ట్రాక్టర్ల ద్వారా మట్టిని వేసి ట్రాక్టర్ ద్వారా చదును చేశామన్నారు. మాజీ సాగునీఇ సంఘం అధ్యక్షుడు హెచ్.శివశంకరగౌడ, ఎల్లప్ప, గాదెప్ప, సిద్ధప్ప, బసవరాజ్, గాదిలింగ, లింగన్న, రామయ్య, అంజి, వీరేష్, కృష్ణయ్య, రైతులు పాల్గొన్నారు.

వేసవికాలంలో తాగునీటి కొరత లేకుండా సమగ్ర చర్యలు

హొళగుంద, ఏప్రిల్ 13, ప్రభాతవార్త; మండలంలో వేసవికాలం ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎంపీపీ నూర్జహాన్, ఎంపీడీఓ విజయలలిత సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఎంపీపీ నూర్జహాన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ విజయలలితతో కలిసి ఆమె పలు అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఎంపీపీ నూర్జహాన్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో తాగునీటి సరఫరా నిరంతరంగా కొనసాగేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎంపీడీఓ విజయలలిత మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో తాగు నీటి పరిస్థితిపై నిరంతరం మానిటరింగ్ నిర్వహిస్తున్నామన్నారు. గ్రామాల వారీగా నివేదికలు సేకరిస్తూ, సమస్యలు ఉన్న ప్రాంతాల్లో తక్షణ చర్యలు తీసుకుంటున్నామన్నారు. డిప్యూటీ ఎంపీడీఓ చక్రవర్తి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శోభారాణి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రామ్‌లీలా, హౌసింగ్ ఏఈ గోపీనాథ్‌వర్మ, వైస్ ఎంపీపీ సింధువాళం గాదమ్మ, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వీవోఏల సమస్యలు పరిష్కారించాలి

నందికొట్కూరు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త: గతీ మూడు నెలలుగా వివోఏలకు రావలసిన వేతనాలను వెంటనే చెల్లించాలని, హెచ్ఆర్ పాలసీని, కనీసం వేతనాలు చెల్లించాలని వివోఏల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక రెవిన్యూ కార్యాలయం వద్ద సి.ఐ.టి.యు. ఆధ్వర్యంలో ధర్నా చేసి తహసిల్దార్ బి.శ్రీనువాసులు కు వినతి పత్రం అందజేశారు. వివోఏల సంఘం నాయకులు పుల్లంరాజు,సిఐటియు పట్టణ కార్యదర్శి టి.గోపాలకృష్ణ మాట్లాడుతు వెలుగు వివోఏలకు కనీస వేతనాలు చెల్లించాలని, రాష్ట్ర వ్యాప్తంగా 28 వేల మంది వివోఏలు పొదుపు సంఘాల మహిళలకు సుధీర్ఘంగా సేవలు అందిస్తున్నారని, ఉద్యోగ భద్రత కోసం మొబైల్ సిమ్ కార్డు,గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం తదితర డిమాండ్ల సాధనకు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. వివోఏలు మహేశ్వరమ్మ, సతీష్, నాగరాజు, ఆదం, లక్ష్మి, మౌలాలి పాల్గొన్నారు.

విద్యుతఘ్ షార్ట్‌స్యూట్‌తో అవుల మృతి

నంద్యాల, ఏప్రిల్ 13, ప్రభాతవార్త ప్రతినిధి : రుద్రవరము మండలంలోని భూమానాయుడిపల్లె గ్రామానికి చెందిన రైతు సుదాకరు కు చెందిన రెండు అవులు విద్యుత్ షార్ట్‌స్యూట్‌తో మృతి చెందగా అదుకోవాలని కోరగా గ్రీవెన్సులో నష్టపరిహారము అందించారు. ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ విద్యుత్ షార్ట్ స్యూట్ లోపమయు కారణంగా సుదాకరు తన జీవనోపాదికి అదారమైన రెండు అవులను కోల్సవడము చాలా బాదాకరమని చెప్పారు. సదాకరణంగా వర్షాలు వరదల వంటి ప్రకృతి విపత్తుల సందర్భములో ప్రభుత్వం నిబందనల ప్రకారము నేరుగా సహాయం అందించే అవకాశము లేదని తెలిపారు. అయితే రైతు ఎదుర్కొన్న కష్టాన్ని పరిగనలొఒకి తీసుకుని రూ 1లక్ష అర్థిక సహాయం అంద జేసినట్లు కలెక్టరు వెల్లడించారు. ఈ సమాయాన్ని సద్వినియోగము చచేసుకుని తిరిగి జీవనోపాది ని సంపాదించుకోవాలని రైతుకు సూచించారు.

జన గణన భవిష్యత్ తరాల సంక్షేమానికి పునాది..

కోసిగి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త : సోమవారం స్థానిక కేజీబివి పాఠశాలలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 16వ జన గణన కార్యక్రమంలో భాగంగా మొదటి విడత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా మూడు రోజుల పాటు 41 మంది ఎన్యూమరేటర ్లకు, 5 మంది సూపర్‌వైజర్లకు 2027 జనాభ గణనకు సంబందించిన విధి విధానాలు, కంటెంట్ గణనపై చార్టు ఆధారంగా వివరించడం జరిగింది. రికార్డులలో తప్పుడు నమోదు కార్యక్రమాలు చేయకూడదని, జాగ్రత్తగా సేకరించే విధంగా ఉండాలని సూచించారు.రెండవ రోజు కూడా గణనపై చార్టుఆధారంగా కోసిగిమండల ఫీల్డ్‌ట్రైనర్ రామనాయుడు, హనుమంతరెడ్డి వీరు శిక్షణ అందించడం జరుగుతుందన్నారు.. మూడో రోజు ఇందుకు సంబందించిన వివరాలను గ్రూపులుగా విభజించి యూప్‌లలోని ముఖ్యాంశాలను, అంచనాలు కట్టడం, క్షేత్రస్థాయిలో ఎలా వ్యవహరించాలో ప్రాక్టిస్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.. మండల సెన్సస్ ఆఫీసర్ వేణుగోపాల్ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించి జనాభా గణన ముఖ్యమైనదని తెలిపారు.. కోసిగి మండలంలో మొత్తం 4 బ్యాచ్‌లలో 145 మంది ఎన్యూమరేషన్ బ్లాక్‌కు గానూ 140 మంది ఎన్యూమరేటర్లు, 23 మంది సూపర్‌వైజర్లుకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

హజ్‌యాతక్రు వెళ్తున్న హాజీలకు విందు, సన్మాన కార్యక్రమం



ఆదోనిలీగల్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త; ఆదోని పట్టణంలోని ఎస్‌కేవీ ఫంక్షన్ హాల్‌లో టీడీపీ పార్టీ నాయకులు డి.ఆరీఫ్‌బాషా ఆహ్వానం మేరకు హజ్ యాత్రకు వెళ్తున్న హాజీలకు విందు, సన్మాన కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. టీడీపీ సీనియర్ నాయకులు కొంకా ఉమాపతినాయుడు పాల్గొని హజ్ యాత్రికులు క్షేమంగా యాత్ర పూర్తి చేసి తిరిగి రావాలని, రాష్ట్ర ప్రజలు, ఆదోని పట్టణాభివృద్ధి, ప్రజల సుఖ సంతోషాల కోసం దువా చేయాలని కోరారు. అలాగే యాత్రికులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ నాయకులు అల్తాఫ్‌హుసేన్, జాఫర్‌సాధిక్, అసిఫ్‌బాషా, మన్సూర్, ఇతర మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

హొళగుంద రెగ్యులర్ తహసీల్దార్‌గా లక్ష్మీరాజు

హొళగుంద, ఏప్రిల్ 13, ప్రభాతవార్త; హొళగుంద మండల తహసీల్దార్‌గా లక్ష్మీరాజు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ లక్ష్మీరాజును డిప్యూటీ తహసీల్దార్ నిజాముద్దీన్ రెవెన్యూ అధికారి మహేష్, వీఆర్వోలు పూలమాలలు వేసి స్వాగతం పలికారు. అలాగే పార్టీల నాయకులు తహసీల్దార్‌కు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలో రెవెన్యూ పరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. సమస్యలు ఉన్న ప్రజలు మధ్యవర్తులను ఆశ్రయించి మోసపోవొద్దని, నేరుగా తనను సంప్రదించాలన్నారు. రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్ఎల్‌సీ కాలువ నీటిని విడుదల చేయాలని ఈఈకి వినతి

మంత్రాలయం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త; మంత్రాలయం, పెద్దకడబూరు మండలాల్లోని ఎల్ఎల్‌సీ (ఎంఐ ట్యాంకు) కాలువకు నీటిని విడుదల చేయాలని కోరుతూ వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి సి.వి.విశ్వనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో రెండు మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు ఎమ్మిగనూరు పట్టణంలోని ఎల్ఎల్‌సీ ఈఈకి సోమవారం వినతి పత్రం అందించారు. విశ్వనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాదిలాగానే ఈ ఏడాది కూడా ఎల్ఎల్‌సీ కాలువ సమీపంలోని రైతులు రెండవ పంట సాగు చేయడం జరిగిందన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ఎప్పుడూ నీటికుండలా ఉండే విధంగా చర్యలు తీసుకుని ప్రత్యక్షంగా, పరోక్షంగా తాగు, సాగునీటిని అందించడం జరిగిందన్నారు. అదే తరహాలోనే రెండో పంటకు నీటిని విడుదల చేశారో అదేవిధంగా ఈ ఏడాది కూడా ఎల్ఎల్‌సీ నీటిని విడుదల చేసి అన్నదాతలకు అండగా నిలవాలని కోరారు.

మంత్రాలయం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఎం.దస్తగిరిబాబు

మంత్రాలయం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త; మంత్రాలయం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఎం.దస్తగిరిబాబు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తనదృష్టికి తీసుకురావాలన్నారు. మధ్యవర్తులను ఆశ్రయించి మోసపోవద్దన్నారు.

తపాలాశాఖలో పార్సిల్ ప్యాకింగ్ కేంద్ర సౌకర్యం

కర్నూలు విద్య, ఏప్రిల్ 13, ప్రభాతవార్త: తపాల శాఖ ద్వారా రాష్ట్రంతో పాటు దేశ విదేశాలకు తక్కువ ఖర్చుతో పార్సిల్ పంపించే సౌకర్యంలో భాగంగా నూతనంగా పార్సిల్ బుకింగ్ కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని కర్నూలు పోస్టల్ సూపరింటెండెంట్ జనార్థన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన కర్నూలు ప్రధాన తపాల శాఖ కార్యాలయంలో మాట్లాడుతూ కర్నూలు డివిజన్ పరిధిలో కర్నూలు ప్రధాన తపాల కార్యాలయం, కర్నూలు క్యాంపు బి, ఆదోని, ఎమ్మిగనూరు, డోన్ తపాల ప్రధాన కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రైవేట్ పార్సిల్ సంస్థల కంటే తక్కువ చార్జీలతో సౌకర్యం పొందవచ్చన్నారు. ఈకార్యక్రమంలో పోస్టుమాస్టర్‌లు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఆళ్లగడ్డలో అంబేద్కర్ జయంతి, బహిరంగ ర్యాలీ

ఆళ్లగడ్డ, ఏప్రిల్ 13, ప్రభాతవార్త: నేడు బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బహిరంగ ర్యాలీ నిర్వహించి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని జై భీమ్ మాల సంఘం నాయకులు ప్రజాసంఘాల నాయకులు తెలిపారు. అంబేద్కర్ ర్యాలీ నిర్వహణ జయంతి వేడుకలకు పట్టణ సిఐ యుగంధర్ కు సోమవారం అనుమతుల పత్రాన్ని అందించి అనుమతులు కోరారు. వారు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని కార్యక్రమానికి ప్రతిఒక్కరు హాజరయి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం ఆళ్లగడ్డ తహశీల్దార్ కార్యాలయం నుండి నాలుగు రోడ్ల కూడలి అంబేద్కర్ విగ్రహం వరకు బహిరంగ ర్యాలీ ఉంటుందని అనంతరం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని వారు తెలిపారు. వివిధ పార్టీ ప్రజా సంఘాల నాయకులు పాల్గొనా న్నరు.

కంటి అద్దాల పంపిణి

పాములపాడు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త: గత ఏప్రిల్ 16న భానకచర్ల గ్రామంలో మెగా మల్టీ ఉచిత వైద్యశిబిరాన్ని ఆవుల పుల్లారెడ్డి ట్రస్ట్, కోరమండల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అందులో దాదాపు 130 మందికి కంటి అద్దాలను రెఫర్ చేయడం జరిగింది. వాటిని సోమవారం ఎవిఎన్‌రెడ్డి, ఆవుల జయసుధ చేతుల మీదుగా లబ్దిదారులకు పంపిణి చేశారు. ఈసందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ కోరమండల్ వారు భానకచర్ల గ్రామంలో పాఠశాల అభివృద్ధికి, మెడికల్ క్యాంపు నిర్వహించి గ్రామ ప్రజలకు సేవలు అందించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడ అవసరమైన సేవలు అందించేందుకు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో కోరమండల్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నందరం తహాశీల్దార్‌గా వహాబ్ బాధ్యతలు

నందవరం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త: విధుల బదిలీల్లో భాగంగా ఇక్కడ పని చేస్తు న్నటువంటి శ్రీనివసులు ఎమ్మిగనూరుకు బదిలీ కాగ ఆ స్థానంలో కర్నూలు కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్న వహాబ్ నందవరం మండలానికి బాధ్యతలు చేపట్టారు. వేసవి దృష్ట్యా తహాశీల్దార్ కార్యాలయానికి వచ్చిన ప్రజలకు నీటి కొరత ఉందని ఆయన కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు చేసి మొట్టమొదటి బాధ్యతను నిర్వహించుకున్నారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్నిగ్రామాల్లో రెవిన్యూ సమస్యలు తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈకార్యక్రమంలో డిప్యూటి తహాశీల్దార్ మహేష్, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ రవీంద్రారెడ్డి, సర్వేర్ అక్బర్ బాషా, వీఆర్వోలు, వీఏఏలు పాల్గొ న్నారు.

04 page 13_04 page 13.qxd 13-04-2026 PM 10:35 Page 1

ప్రజలకు జవాబు దారీగా పని చేయండి

:100 శాతం పిర్యాదుల పరిస్కారం తప్పనిసరి

నంద్యాల, ఏప్రిల్ 13,ప్రభాతవార్తప్రతినిధి

జిల్లాలో ప్రజా సమస్యల పరిస్కానికి జవాబుదారీగా పని చేస్తూ సమస్యలనువేగవంతముగా పరిస్కారించాలని జిల్లా కలెక్టరు రాజకుమారి అదేశించారు. సోమవారము కలెక్టరేట్‌లోని పిజిఆర్‌యస్ హాల్లో నిర్వహాంఇచిన ప్రజా సమస్యల నిర్వహించారు. జేసి కార్తక్, డిఆర్ఓ రాంనాయక్, జిల్లా స్థాయి అదికారులు పాల్గొన్నారు. ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ గతంలో పరిస్కారించిన కొన్ని గ్రీవెన్సులు మళ్లీ రీఓపన్ అవుతున్నాయని అలాంటి కేసులను అత్యంత ప్రాదాన్యతతో పరిస్కరించాలని సూచించారు. ఇందుకు సంబందించి వివిద శాఖకలకు సంబందించిన 17మంది అదికారులతో పాటు సమీక్షిస్తానని తప్పనిసరిగా సంబందిత పత్రాలతో హాజరు కావాలని కలెక్టరు సూచించారు. పిర్యాదల పరిస్కారంలో పారదర్శకత కోసం అదికారుల సమక్షంలోనే పిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి అబిప్రాయాలను నమోదు చేసి సియం కార్యాలయాకి నివేదిక పంపుతామని తెలిపారు. ప్రతి

వారము జరిగే సమీక్షలకు ముందు 100శాతము పిర్యాదలు పరస్కారం జరుగాలని లేనిపక్షంలో సంబందిత అదికారులపై చర్యలు తప్పవన్నారు. పిజిఆర్‌యస్ నివేదికిపై ప్రత్యేక దృష్టి పెట్టి సంబందిత వివరాలను నిర్దేశిత సమయంలోగా సమర్పించాలన్నారు. పిర్యాదుదారులకు ఎండార్సు మెంటు ఇవ్వడము లేదా వారి వద్దకు వెళ్లి పరిష్కారము నమోదు చేయడము తప్పనిసరి అని తెలిపారు. డాక్టరుఏబిఅర్ అంబేద్కరు జయంతి కార్యక్రమాలకు అదికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ప్రభుత్వ కార్యక్రమాల పట్ల బాద్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అదేవిదముగా ఐగాట్ 4 అవర్ లెర్నింగ్ కార్యాక్రమాన్ని పూర్తి చేసి వెంటనే సర్టిఫికెట్లు సమర్పించాలని కలెక్టరు అదేశించారు. అదికారుల హాజరు పనితీరుపై కలెక్టరు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ అదేశాల పట్ల నిర్లక్ష్యం సహించబోమని అన్నారు.పనితీరు అదారముగా మార్కులు ప్రకటిస్తామని తెలిపారు. అలాగే కెసిఐల నమోదు శిక్షణా కార్యక్రమాలు సర్టిజ్ తనికీలు షోకాజ్ నోటీసులు జారీ వంటి అంశాలో కఠినంగా వ్యవహరించాలని అదేశించారు. స్పెస్ శిక్షణను సమర్థవంతముగా నిర్వహించాలని కలెక్టరు అదికారులను అదేశించారు.

ప్రతి సోమవాము జరిగే గ్రీవెన్సు డే కు వందల సంఖ్యలో ప్రజలు వస్తున్నందుకు క్షేత్ర స్థాయిలో నే సమస్యలను పరిస్కారించాలని సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని స్పషనమటు చేశారు. అంతేకాకుండా జలదార జలహారతి కర్యాక్రమాలపై నిరంతర సమీక్ష ఉంటుందని కెసి కాలువ మరియు తెలుగు గంగా పనులను వేగవంతము రేయాలని అవసరమైతే ఇతర పథకాల కింద కూడా పనులు చేపట్టాలని సూచించారు.

ప్రశ్నార్థకంగా మారనున్న గ్రంధాలయాల నిర్వహాణ

- కోట్లలో పేరుకొని పోయిన మున్సిపల్ సెస్ బకాయిలు
- న్యూస్ పేపర్లకు ఆరు నెలలుగా చెల్లించని బిల్లులు
- ఆరు నెలలుగా ఉద్యోగులకు అందని వేతనాలు

నందికొట్కూరు,ఏప్రిల్ 13, ప్రభాతవార్త:

ఉమ్మడి జిల్లాలో గ్రంధాలయాల నిర్వహాణ ప్రశ్నార్థకంగా మారనున్నాయా అంటే అవుననే అంటున్నారు పాఠకులు, ఉమ్మడి జిల్లాలో దాదాపు 90 వరకు గ్రంధాలయాలు నడుస్తున్నట్లు తెలిసింది. మున్సిపాల్టీలు, గ్రామ పంచాయితీలు ప్రజల నుండి ఇంటి పన్నులతో పాటు గ్రంధాలయ సెస్ కూడా వసూలు చేయడం జరుగుతున్నది. మున్సిపాల్టీ వారు, గ్రామ పంచాయితీ అధికారులు తిరగి గ్రంధాలయాలకు చెల్లింక పోవడంతో అవి కోట్లలో పేరుకొని పోవడంతో నిధులు లేక గ్రంధాలయాల నిర్వహాణ భారంగా మారింది. ఎన్ని సాంకేతిక మార్పులు వచ్చిన గ్రంధాలయాలకు ఏ మాత్రం ప్రాధాన్యత తగ్గలేదని సామాన్యుల నుండి మధ్య తరగతి వారి వరకు గ్రంధాలయానికి వెళ్ళడం పేపర్లు, పుస్తకాలు చదువుతునే ఉన్నారు. నందికొట్కూరు మున్సిపాల్టీ నుండి గ్రంధాలయానికి దాదాపు రూ.20 కోట్లకు పైగా బకాయి, అలాగే గ్రామ పంచాయితీల నుండి రూ. 5 కోట్ల వరకు సెస్ రూపంలో బకాయిలు ఉన్నట్లు తెలిసింది. గ్రంధాలయానిక వస్తున్న న్యూస్ పేపర్లకు ఆరు నెలలుగా బిల్లులు చెల్లించక పోవడంతో నిలిపివేసే పరిస్థితి ఏర్పడింది. గ్రంధాలయాల సిబ్బందికి సైతం ఆరు నెలలుగా వేతనాలు అందలేదని

చర్చించుకుంటున్నారు. మున్సిపాల్టీలు, గ్రామ పంచాయితీలు వసూలు చేసుకున్న గ్రందాలయాల సెస్ చెల్లిస్తే గ్రంధాలయాలకు పూర్వ వైభవం వస్తుందని పాఠకులు తెలిపారు. ఇటీవలే గ్రంధాలయాల పరిరక్షణ కమిటీ వారు గ్రంధాలయాల పరిస్థితిపై ఆంధోళన వ్యక్తం చేస్తు మున్సిపాల్టీలు, గ్రామ పంచాయితీలు వెంటనే సెస్ బకాయిలను వెంటనే చెల్లించి పాఠకులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా గ్రంధాలయాలు నడిచేలా చూడాలని వారు తెలిపారు.

క్రికెట్ బెట్టింగ్ నిర్వహకులకు పోలీసుల కఠిన హెచ్చరిక

: పిడి యాక్ట్ అమలు చేస్తాం

ఆదోని క్రైమ్ , ఏప్రిల్ 13 ప్రభాతవార్త :

ఆదోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వ్యక్తులపై పోలీసులు కఠిన చర్యలకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో, ఈరోజు సంబంధిత బెట్టింగ్ నిర్వాహకులను స్టేషన్‌కు పిలిపించి వారికి ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ, పోలీసు శాఖ ఆదేశాలకు విరుద్ధంగా క్రికెట్ బెట్టింగ్ కొనసాగించిన పక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బెట్టింగ్ కార్యకలాపాలలో పాల్గొన్నవారిపై పీడీ చట్టం (పిడి యాక్ట్) అమలు చేయడంతో పాటు, అక్రమంగా సంపాదించిన ఆస్తులను జప్తు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అంతేకాకుండా, వారి బ్యాంకు ఖాతాలను కూడా నిలిపివేయబడతాయని తెలిపారు. క్రికెట్ బెట్టింగ్ నిర్వహించేవారికి సహకరించే వ్యక్తులపైనా సమానంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండి చట్టాన్ని గౌరవించాలని సూచించారు.పోలీసుల ఈ చర్యలతో పట్టణంలో క్రికెట్ బెట్టింగ్ పై గట్టిగా ఉంచామని సీఐ పి.చంద్రశేఖర్ తెలిపారు.

పత్తికొండ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తా

- ఎమ్మెల్యే కేఈ

పత్తికొండ,ఏప్రిల్ 13,ప్రభాతవార్త:

నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా పని చేస్తానని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌బాబు అన్నారు. సోమవారం ఎమ్మెల్యే ఇరిగేషన్ అధికారులతో కలిసి చెరువును పరిశీలించారు. చెరువులో ఎంత మేరకు నీటి నిలువ ఉందో పరిశీలించారు. చెరువులో ఉన్న ముళ్ళ చెట్లను క్లియర్ చేయాలని అధికారులకు సూచించారు. హంద్రీనీవా నీటితో 68 చెరువులను నింపాలని తన తండ్రి కేఈ కృష్ణమూర్తి గత టిడిపి హయాంలోనే ప్రతిపాధనలు తయారు చేసి నిధులను మంజూరు చేయించారన్నారు. అప్పటికే 60 శాతం పనులను కూడా పూర్తి చేశామని, అనంతరం అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం చెరువులకు నీరు నింపే అంశాన్ని పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. ఎన్నికల సయంలో హడావిడిగా పనులు పూర్తి చేసి ప్రారంభించినా చెరువులకు చుక్కనీరు చేరలేదన్నారు. తిరిగి అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి నియోజకవర్గంలోని చెరువులను నీటితో నింపుతొందన్నారు. 68 చెరువులకు నీరు నింపే ప్రతిపాదనలు, ఏనిమిదేండ్లకు అమలు అయ్యాయన్నారు. వర్షాధారాలపై ఆధారపడ్డ పత్తికొండ నియోజకవర్గంలో వ్యవసాయ తాగునీటి అవసరాల కోసం హంద్రీనీవా నీటిని తరలించుకునేందుకు మరిన్ని ప్రాజెక్టులను తెచ్చేందుకు సిద్ధం అవుతున్నామని ఆయన తెలిపారు.

ఆర్జీలు రీఓపెన్ కానివ్వొద్దు

- నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్

కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 13, ప్రభాతవార్తః

ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమానికి వచ్చే ఆర్జీలు రీఓపెన్ కానియోద్దని నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్ అధికారులను అదేశించారు. సోమవారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగర పాలక సమావేశ భవనంలోని నిర్వహించిన పీజీఆర్ఎస్‌కు 16 ఆర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ పేర్కొన్నారు. ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్యధికారి డా.ఎం రఘు, ఇంచార్జి సిటిప్లానర్ వై వెంకటరమణ, ఆర్వో స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

వీరేంద్రను పరామర్శించిన జిల్లా అధ్యక్షురాలు.

ఆదోని ఏప్రిల్ 13 ప్రభాతవార్త.

అనారోగ్యంతో చికిత్స పొందుతున్న మండల అధ్యక్షుడు శివప్ప కుమారుడు వీరేంద్రను సోమవారం జిల్లా అధ్యక్షురాలు ఆదిగుడిసే కృష్ణమ్మ పరిమర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వీరేంద్ర ఆరోగ్యం బాగాలేదని తెలుసుకొని మధు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వీరేంద్రను పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు

అర్జీలపరిష్కారములో.. 95శాతం లక్ష్యం సాదించాలి

: పనితీరుతక్కువగా ఉన్న 10మంది అధికారులకు షోకాజ్‌నోటీసులు

: పిజిఆర్‌యస్‌లో 296 రెవెన్యుకి 164 అర్జిలు

నంద్యాల,ఏప్రిల్ 13,ప్రభాతవార్తప్రతినిధి

ంప్రజల నుంచి వచ్చే ప్రతి అర్జినీ సకాలంలో సమర్థవంతమగా పరిస్కరించడము ప్రభుత్వ ప్రదాన లక్ష్యమని ప్రజా సమస్యల పరిస్కార వేదికకు వచ్చే అర్జీలల్లో కనీసము95 శాతము వరకు నాణ్యమైన పరిస్కారం అందించాలని జిల్లా కలెక్టరు రాజకుమారి అదికారులకు స్పష్టమైన అదేశాలు జారీ చేశారు. సోమవారము కలెక్టరేట్లఒకి పిజిఆర్‌యస్‌మాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిస్కార వేదిక కార్యక్రమంలో అమె స్వయంగా ప్రజలనుంచి వినతులు స్వీకరించారు. ఈకార్యక్రమంలో జేసి కార్తిక్ డిఆర్ఓ రాంనాయక్ నోడల్ అదికరి ఉమాహేశ్వరి వివిద శాఖల అదికారులు పాల్గొన్నారు. ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ అర్జిలను కేవలము ముగించడము కాకుండా సమస్య మూలాన్ని గుర్తించి శాశ్వత పరిసాంర చూపడము అత్యంత ముఖ్యమన్నారు. చూపడమన్నారు. ప్రతి అర్జిదారుడు సంతృప్తి చెందే విదముగా పరిస్కారం అందించడమే ల్యేంగా పని చేయాలని సూచించారు.95శాతము పరిస్కార లక్ష్యాన్ని చేరుకోవడము ద్వారా త్వరలోనే 100శాతము లక్ష్యాన్ని సాదించేలా కీసి చేయాలని అదికారులకు దివానిర్దేశం చేశారు.

ఫ్రీ..అడిట్‌పురోగతి వివరాలు

ఫ్రీ అడిట్ ప్రక్రియలో బాగంగా జనవరి ప్రిబవరి నెలలకు సంబందించినమొత్తం 42258 అర్జిలను పరిస్కరించినట్లు కలెక్టరు చెప్పారు. అందులో 30798 (72.88శాతము) అర్జిలు ప్రీఅడిట్ చేయగా వాటిలో 27365(88.85శాతము) అర్జిలకు సరైన విదముగా పరిస్కారం చూపించినట్లు వెల్లడించారు అయితే 3433(11.15శాతము) అర్జిలల్లో లోపాలు ఉన్నట్లు గుర్తించబడినట్లు చెప్పారు. ఈ లోపాలను తగ్గించి పరిస్కారరాల నాణ్యతను మరింత మెరుగు పరచాలని సంబందిత అదికారులను అదేశించారు. అర్జిదారుల సమస్యలను వేగవంతము పారదర్శకంగా పరిస్కారించడములో విశేషంగా పని చేసిన 10మంది అదికారులను గుర్తించి కలెక్టరు అబినందించారు. ప్రజలకు అందుబాటులో ఉండి బాద్యాతయుతముగా వ్యవహరించిన అదికారులను అదర్శంగా తీసుకోవాలని ఇతరులకు సూచించారు. అదే సమయలో అర్జిలను నిర్లక్ష్యంగా పరిష్కరించిన 10మంది అదికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని పిజిఆర్‌యస్ నోడల్ అదికారిని అదేశించారు. ప్రజా సేవలో నిర్లక్ష్యానికి తావు లేదని కలెక్టరు స్పష్టము చేశారు.

పిజిఆర్‌యస్ ద్వారా 296 అర్జిలు

ప్రజా సమస్యల పరిస్కార వేదికలో బాగంగా పిఇజఆర్‌యస్ ద్వారా మొత్తం 296 అర్జిలు స్వీకరించబడ్డాయన్నారు. ఈ అర్జిలను సంబందిత శాఖలు పంపించి నిర్దిష్ట గడువులో పరిస్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టరు అదేశాలు జారీ చేశారు. పిజిఆర్‌యస్‌ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలుబండిఅత్మకూరు మండలానికి చెందిన సయ్యద్‌జీనత్ బీకు సంబందించిన భూమి పై సివిల్‌కోర్టు ద్వారా తీర్పు వెలువడిన నేపద్యములో రాజారెడ్డి అనే వ్యక్తిఆ భూమిలో 69 సెంట్లు అక్రమించాడని పిర్యాదుఅందింది. జూపాడుబంగ్లా మండలం బన్నూరుగ్రామానిఇక చెందిన రాణెమ్మ తనకు సర్వేనెంబరు 751సి3లో భూమి ఉన్నప్పటికి అ భూమికి రహదారి '(రాస్తా) సౌకర్యము లేక పోవడము కాలువ సౌకర్యము కూడా లేకపోవడము ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. రెవెన్యు క్లినిక్స్ భూ సమస్యలను సమగ్రంగా పరిష్కారంభూ సంబందించి సమస్యలను సమగ్రంగా వేగంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్నాట్లు చేసిన రెవెన్యు క్లినిక్‌న ప్రజలకు ఎంతో ఉపయోగకరముగా మారుతున్నట్లు కలెక్టరు తెలిపారు.

మే చివరి నాటికి.. పనులు పూర్తి

హోలహర్వి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:

ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాలకు తాగునీరు, సాగునీరు అందిస్తున్న తుంగభద్ర జలాశయం గేట్ నిర్మాణం పనులు మే చివరి నాటికి పూర్తి చేస్తామని టీబీ డ్యాం అధికారులు తెలిపారు. తుంగభద్ర జలాశయంలో 33 గేట్లు దశాబ్దాల కాలం నాటి పాత గేట్లు స్థానంలో రూ.47 కోట్లతో బిగించినట్లు డ్యాం అధికారులు తెలిపారు. మీ గత 22 గేట్లకు ట్రయల్ రన్ పూర్తి చేశామని తెలిపారు. వచ్చే ఖరీఫ్ నుంచి జలాశయం పూర్తి స్థాయిలో గేట్లు అందుబాటులోకి రానున్నాయని డ్యాం అధికారులు తెలిపారు.

పేరుకుపోయిన భూ సమస్యలు.. పరిష్కార దిశలో తహసిల్దారు

చాగలమర్రి ఏప్రిల్ 13: ప్రభాతవార్త :

మండలంలోని వివిధ గ్రామాలలో గత కొన్ని సంవత్సరాలుగా పేరుకుపోయిన భూ సమస్యలను నూతనంగా విధుల్లో చేరిన తహసిల్దార్ ఫణీంద్రుడు యుద్ధ ప్రాతిపదికన పరిష్కార దిశలో రికార్డులను పరిశీలించి సంబంధిత రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో (పి జి ఆర్ ఎస్) లో వచ్చిన ఫిర్యాదులకు స్పందించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి పరిష్కరించుటకై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వచ్చిన అర్జీలను పరిశీలించారు. రేషన్ కార్డులు కొరకు, పొలాలకు వెళ్లే రాస్తా, రికార్డులలో తప్పులతడకగా నమోదైన భూములు ఇంటి స్థలాలు, భూముల ఆక్రమణలు, పట్టాదారు పాసుపుస్తకాలు, ఆన్లైన్లో నమోదు కార్యక్రమాలు, పట్టా భూముల్లో దౌర్జన్యంగా ఆక్రమించడానికి సాగు

చేస్తున్న వారిపై వచ్చిన అర్జీలను పరిశీలించారు. గతంలో పనిచేసిన ఇన్చార్జి తహసిల్దార్ నిర్లక్ష్యంతో వ్యవహరించడంతో పలు సమస్యలు పేరుకుపోయాయని రైతులు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాహిర్ హుస్సేన్, పంచాయతీరాజ్ ఇంజనీర్ కొండారెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి రంగ నేతాజీ, వివిధ శాఖ అధికారులు హాజరయ్యారు.

జలధారజల హారతి కార్యక్రమంతో నీటి సంరక్షణపై అవగాహన

కౌతాళం, ఏప్రిల్ 14, ప్రభాత వార్త :

ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టాలి – నీటి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత" అని ఎన్. రాఘవేంద్ర రెడ్డి పేర్కొన్నారు. మంత్రాలయం నియోజకవర్గంలోని కౌతాళం మండలం వల్లూరు గ్రామ సమీపంలోని చెరువు వద్ద "జలధారజల హారతి" 100 రోజుల నీటి భద్రత కార్యక్రమం సందర్భంగా అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇంచార్జీ ఎన్. రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ, భవిష్యత్తు తరాలకు నీటి కొరత రాకుండా ఉండాలంటే ఇప్పటి నుంచే భూగర్భ జలాలను పెంపొందించే చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో చెక్ డ్యాంలు

నిర్మించడం, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం ద్వారా నీటి నిల్వలను పెంచుకోవచ్చని వివరించారు. ఎల్.ఎల్.సి టిబిపి చైర్మన్ టిప్పు సుల్తాన్, మైనర్ ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ డి.ఈ కిష్టన్న, మండల అభివృద్ధి అధికారి, మండల అధ్యక్షుడు సురేష్ నాయుడు మాట్లాడుతూ, నీటి సంరక్షణలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, సమష్టిగా కృషి చేస్తేనే నీటి భద్రత సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు ఆడివప్ప గౌడ్, పట్టాభి, బోయ మారెప్ప, సౌద్రి బసవరాజు, యువ నాయకులు సతీష్ నాయుడు, కురువ వీరేష్, చిన్న సిద్దయ్య, రామలింగన్న, చంద్రన్న, గ్రామ మాజీ సర్పంచ్ పంపపాతి, భూషణ్ గౌడ్, రామన్న గౌడ్, లక్కే గోవిందు, గోపాల్ నాయక్, అధిబసవ గౌడ్, కర్రెప్ప తదితరులు పాల్గొన్నారు.

జనాభా గణన పకడ్బందీగా చేపట్టాలి

పెద్దకడబూరు ఏప్రిల్ 13 ప్రభాతవార్త :

మండలంలో చేపట్టే జనాభా గణన ను పకడ్బందీగా చేపట్టాలని ఎంపీడీవో ప్రభావతి కోరారు సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ప్రత్యేక సమావేశం నిర్వహించారు సందర్భంగా మాట్లాడుతూ 2027 జనాభా గణనలో భాగంగా మండలంలోని అన్ని సచివాలయాల సిబ్బందికి ఈ రోజు నుండి అనగా నుండి 22/04/2026 వరకు ఇండ్ల జాబితాను ఏ విధంగా తయారు చేయాలి అనే విధి విధానాలను మండల ఫీల్డ్ ట్రైనర్స్ ద్వారా వివరించడం జరిగిందన్నారు ఇందులో భాగంగా

జనాభా గణన వల్ల కలుగు ప్రయోజనాలను వివరిస్తూ దేశము మరియు రాష్ట్రాలలో సామాజిక ఆర్థిక విధానపరమైన రూపకల్పనలను నిర్ణయించుటలో అత్యంత ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని మండల సెన్సెస్ ఆఫీసర్ అయినటువంటి తాసిల్దార్ వివరించారు ఉద్యోగి నిబద్ధతతో జన గణనను పూర్తిచేసి మండలానికి మంచి పేరు తీసుకు రాగలరని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల సచివాలయాల సిబ్బంది ,మండల ఆఫీసర్లు ,తిళీవీ మరియు సెన్సెస్ డీలింగ్ ఆఫీసర్ అయినటువంటి ఏఎస్ఓ జూనియర్ సహాయకులు పాల్గొని 2021లో జరగవలసిన జనాభా గణన కరోనా కారణంగా వాయిదా పడి, వచ్చేనెల అనగా మే 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు మొదట విడతగా ఇండ్ల జాబితా తయారు చేయవలెనని జిల్లా అధికారులు నిర్దేశించారు

చేపల కోసంవెళ్లి నోట్లోకి చేరకుండనే శవమయ్యాడు

కోవెలకుంట్ల, ఏప్రిల్ 13,ప్రభాతవార్త :

వేసవి కాలం వచ్చిందంటే చాలు చేపల వేట కోసం చాలా మంది యువకులు అసక్తి కనబరుస్తూ వాటిని కోసం కెసి కుందూ, జుర్రేరులాంటి వాటిలోకి వెళ్లుతున్నారు. అవే చేపలే వారిపాలిట మృత్యుగా మారుతున్నాయి. నిన్న నంద్యాల లో నేడు కోవెలకుంట్లలో చేపట కోసం వెళ్లి వాటిని తినక మునుపే శవాలైన తేలుతున్నారు. పూర్తి వివరాలోకి వెళ్లితే కోవెలకుంట్ల పట్టణంలోని జి.బాలరాజు (30) అనే అదివారము మద్యహ్నాము చేపటు పట్టేందుకు స్థానిక జుర్రేకు వెళ్లడము జరిగిందని యస్ఐ మల్లికార్జునరెడ్డి చెప్పారు. అయితే చేపలుయ పట్టుతున్న సమయంలో కాలు జారీ వాగులో పడి మునిగి పోయాడు. అయితే నిన్న రాత్రి సోమవారము మద్యహ్నాము వరకు వెతికిన జాడ కనిపించలేదు. చివరుకు 4 సాయంత్రము శవమై తేలాడని యస్ఐ చెప్పారు. మృతుడి బార్య రాజి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు యస్ఐ చెప్పారు,.

కడపు నొప్పి తాళలేక యువకుడి ఆత్మహత్య

తుగ్గలి,ఏప్రిల్ 13,ప్రభాతవార్త:

తీవ్రమైన కడుపు నొప్పితో భాధపడుతు ఓ యువకుడు ప్రాణాలు తీసుకున్న విషాద ఘటన జొన్నగిరి పోలీసు స్టేషన్ పరిధిలోని దిగువ చింతలకొండ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దిగువ చింతలకొండ గ్రామానికి చెందిన కోనేటి శివ(23) అనే యువకుడికి గత అదేళ్లుగా కడుపు నొప్పితో భాధపడుతున్నాడు. ఐదు సంవత్సరాల క్రితం అపెండిక్స్ ఆపరేషన్ చేయించుకున్నప్పటికి తరచుగా కడుపు నొప్పి వేధిస్తూ ఉండడంతో సోమవారం ఉదయం 10 గంటల సమయంలో నొప్పి తీ వ్రత అధిక ం కావడంతో భరించలేక జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరు లేకపోవడంతో ఆత్మహత్య కు పాల్పడినట్లు మృతిడి తండ్రి జగదీశ్వరయ్య ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు జొన్నగిరి ఎస్సై తెలిపారు.

బత్తలూరులో గడ్డివాములు దగ్ధం

- పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ

ఆళ్లగడ్డ, ఏప్రిల్ 13, ప్రభాతవార్తః

ఆళ్లగడ్డ మండల పరిధిలోని బత్తలూరు గ్రామంలో ఆదివారం రాత్రి ప్రమాదవశాత్తు గడ్డివాములు అగ్నికి ఆహుతి అయ్యాయి. రాత్రి వేళ ఒక్కసారిగా మంటలు ఎగిసిపడటంతో గడ్డివాములు పూర్తిగా దగ్ధం అయ్యాయి. భారీగా నష్టం జరిగినట్లు గ్రామస్థులు తెలిపారు. విషయం తెలిసిన వెంటనే వైఎస్సార్‌సీపీ కర్నూలు పార్లమెంటు పరిశీలకులు, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి ఘటనస్థలానికి చేరుకొని నష్టపోయిన కుటుంబాలను, రైతులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. అగ్నిప్రమాదంతో జరిగిన నష్టాన్ని స్వయంగా పరిశీలించి బాధితులతో మాట్లాడారు. కాళీబూడిద అయిన పశుగ్రాసం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి బాధిత రైతులను ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, వైకాపా నాయకులు గంగుల రామిరెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యాగంటి దర్శనం అనంతరం తహసీల్దార్‌గా బాధ్యతలు

బనగానపల్లె, ఏప్రిల్ 13 ప్రభాత వార్త :

రాష్ట్రవ్యాప్తంగా డిప్యూటీ తహసీల్దార్లకు పదోన్నతులు కల్పించడంతో తహసీల్దార్ల స్థాయిలో బదిలీలు చోటుచేసుకున్నాయి. ఇందులో భాగంగా ఆళ్లగడ్డ మండలంలో డీటీగా విధులు నిర్వహిస్తున్న రామిరెడ్డి గారి రాజీవ్ రెడ్డి బదిలీపై బనగానపల్లెకు రెగ్యులర్ తహసీల్దార్‌గా నియమితులయ్యారు. బాధ్యతలు స్వీకరించే ముందు ఆయన మండలంలోని యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బండి మోహీశ్వర రెడ్డి, అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, రాఘవేంద్ర శర్మ, దేవేంద్ర శర్మ, ప్రవీణ్ శర్మలు, సిబ్బంది రమేష్ బాబు, ప్రసాద్, వీఆర్వో గోవిందప్ప, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం బనగానపల్లె స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రామిరెడ్డి గారి రాజీవ్ రెడ్డి నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వీఆర్వోలు, సిబ్బంది ఆయనను పూలమాలలు వేసి, శాలువా కప్పి సత్కరించారు.